జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 331 విశాఖపట్నం | శనివారం 29 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00

# నీట మునిగిన లంక గ్రామాలు

## వరద ఉధృతి

### స్థంబించిన జన జీవనం

### పశువులకు గ్రాసం కొరత

### ఇబ్బందులలో లంక వాసులు



రాజోలు : కోనసీమ లంక గ్రామాలను వరదనీరు చుట్టిముట్టింది. మూడు రోజులుగా వరద గుప్పిట్లో లంక గ్రామాలు విలవిల్లాడుతున్నాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో లంక గ్రామాల ముంపు బారినపడ్డాయి. కొంత మంది సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు. వరద ఉధృతితో లోతట్టు లంక గ్రామాల్లోని ఇళ్లలోకి వరద చేరింది. ఎక్కడికక్కడ కాజ్‌వేలు నీటమునిగాయి. కొందరు మరపడవలు, నాటు పడవలను ఆశ్రయించి నిత్యావసరాలు తెచ్చుకుంటున్నారు. పెరుగుతున్న వరదతో రాకపోకలు కష్టంగా మారాయి. వరద ఉధృతితో సఖినేటిపల్లి మండలంలోని అప్పనారామునిలంక, సఖినేటిపల్లిలంక, కొత్తలంక, టేకిశెట్టిపాలెంలోని కొంతభాగం, మలికిపురం మండలంలోని రామరాజులంక, బాడవ గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. గ్రామాల్లోకి నడుంలోతు నీరు చేరడంతో జనం ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. టేకిశెట్టిపాలెంలో నివాసాలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోవడంతో ఏటిగట్టుపై గుడారాలు ఏర్పాటు చేసుకున్నారు. గర్భిణులు, పిల్లలతో ఇబ్బందులు పడుతున్నామని పాములు సంచరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వద్ద వశిష్ట గోదావరికి వరద ఉధృతి పెరిగింది. గత మూడు రోజులుగా నరసాపురం-సఖినేటిపల్లి రేవుల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో లంక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



## కేంద్రం నిధులిస్తున్నా.. వైకాపా దుష్ప్రచారం: పురందేశ్వరి

విశాఖపట్నం: రాష్ట్రానికి కేంద్రం పెద్ద ఎత్తున సాయం చేస్తున్నా.. ఏమీ ఇవ్వడంలేదంటూ వైకాపా దుష్ప్రచారం చేస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు..కేంద్ర నిధులను రాష్ట్రం దారి మళ్లిస్తూ జేబులు నింపుకోవటమే ఈ పరిస్థితులకు కారణమన్నారు. విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. జాతీయ రహదారుల నిర్మాణంతో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంటే.. రాష్ట్ర ప్రభుత్వం గుంతల రోడ్లతో ఇబ్బంది పెడుతోందని విమర్శించారు. "రోడ్ల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రైల్వే జోన్‌కు కేంద్రం కట్టుబడి ఉంది. ఆ దిశగా చకచకా చర్యలు తీసుకుంటుంది. విభజన హామీలను చాలా వరకు కేంద్రం అమలు చేసింది" అని పురందేశ్వరి చెప్పారు..

# కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలి

### వరదలపై సిఎం జగన్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



అమరావతి: భారీ వర్షాలపై కలెక్టర్లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేపట్టారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రేపు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 53.81 అడుగులకు చేరుకునే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది. ధవళేశ్వరం వద్ద కూడా వరద ప్రవాహం సుమారు 16 లక్షలకు చేరుకునే అవకాశాలు ఉన్నట్టుగా అంచనా వేస్తున్నారు. గత ఏడాది గోదావరిలో 26 లక్షల క్యూసెక్కులకుపైగా వరద ప్రవాహం చూశాం. కలెక్టర్లు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి" అని సీఎం ఆదేశించారు.వరద ప్రభావం ఉన్న ప్రాంతాల్లో సహాయ పునరావాసం కార్యక్రమాలు అత్యంత సమర్థవంతంగా సాగాలి. అధికారులు మానవీయ కోణంలో సహాయం అందించాలి. ఒక్క రూపాయి అదనంగా ఖర్చు చేసినా, బాధితులకు అండగా ఉండాలి. కలెక్టర్లు మాకు మంచి చేశారు అన్న మాటే వినిపించాలి. అధికారులు ఈ విషయాన్ని మనసులో పెట్టుకోవాలి. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇప్పటికే ఖాళీలు చేశారు. అవసరం అనుకుంటే.. పరిస్థితిని అంచనా వేసుకుని మిగిలిన ప్రజలను కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. సహాయ శిబిరాల్లో మంచి సదుపాయాలు కల్పించాలి" అని సీఎం అన్నారు.

## 30న పీఎస్ఎల్‌వీ సీ56 ప్రయోగం



సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఈనెల 30వ తేదీ ఉదయం 6.30 గంటలకు సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్(షార్)లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్‌వీ సీ56 ప్రయోగాన్ని నిర్వహించనుంది.ఇప్పటికే నాలుగు దశల అనుసంధానం పనులను పూర్తి చేసి రాకెట్‌ను మొబైల్ సర్వీస్ టవర్ (ఎంఎస్‌టీ)కు తీసుకువచ్చారు. అక్కడ ఏడు ఉపగ్రహాలను రాకెట్ శిఖరభాగాన అమర్చి.. హీట్‌షీల్డ్ క్లోజ్ చేసే ప్రక్రియను బుధవారం పూర్తి చేశారు. 29వ తేదీ ఉదయం 6.30 గంటలకు కౌంట్‌డౌన్‌ను ప్రారంభించనున్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా ఆ సమయాన్ని కొద్దిగా మార్చే అవకాశం కూడా ఉంది. ఈ ప్రయోగం ద్వారా సింగపూర్‌కు చెందిన 422 కిలోల బరువు కలిగిన ఏడు ఉపగ్రహాలను రోదసిలోకి పంపనున్నారు..

## చల్లారని మణిపూర్ మంటలు

### పార్లమెంట్‌లో కొనసాగుతోన్న వాయిదాల పర్వం..



దిల్లీ: ఈ వర్షాకాల సమావేశంలో మణిపుర్ అంశం పార్లమెంట్‌ను కుదిపేస్తోంది. తాజాగా ఇదే విషయమై విపక్ష ఎంపీల నుంచి నిరసన వ్యక్తం కావడంతో రెండు నిమిషాలకే లోక్‌సభ వాయిదా పడింది..దీనికి ముందు పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషి మీడియాతో మాట్లాడుతూ విపక్షాల వైఖరిని తప్పుపట్టారు. 'వారు పార్లమెంట్‌లో శాంతియుత చర్చకు ముందుకురావడం లేదు. అలాగే బిల్లుల్ని ఆమోదించడానికి సహకరించడం లేదు. వారి నుంచి సూచనలు స్వీకరించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. కానీ వారు మాత్రం ఉన్నట్టుండి అవిశ్వాస తీర్మానం తీసుకువచ్చారు. వారు మణిపుర్‌కు సంబంధించిన వాస్తవాలు బయటకురావాలని కోరుకుంటే.. దానిపై చర్చించడానికి పార్లమెంట్‌కు మించి మంచి వేదిక లేదు' అని అన్నారు. మరోపక్క రాజ్యసభలోనూ ఇదే అంశంపై విపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో సభ సోమవారానికి వాయిదా పడింది.

## హైకోర్టు సీజేగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్





విజయవాడ: ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో ప్రమాణం చేయించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సీజే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఏపీ హైకోర్టు సీజేగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ని సీఎం వైయస్ జగన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం వైఎస్ జగన్, టీడీపీ చీఫ్ చంద్రబాబు నాయుడు, పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన ధీరజ్ సింగ్ ఠాకూర్ గురువారం రాత్రి అమరావతికి చేరుకున్నారు. ఇవాళ ఉదయం ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా ఆయన ప్రమాణం చేశారు. 1964 ఏప్రిల్ 25న జస్టిస్ ఠాకూర్ జన్మించారు. 1989 లో ఢిల్లీలో న్యాయవాది వృత్తిని చేపట్టారు. ఆ తర్వాత ఆయన జమ్మూకాశ్మీర్ లో న్యాయవాదిగా పనిచేశారు. 2011లో ఆయన సీనియర్ అడ్వకేట్ అయ్యారు. 2013 మార్చి 8న జమ్మూ కాశ్మీర్ హైకోర్టుకు శాశ్వత జడ్జిగా నియమితులయ్యారు. 2022 జూన్ 10న ఠాకూర్ ముంబై హైకోర్టుకు బదిలీ అయ్యారు. ముంబై నుండి ఆయనను ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా నియమించారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి చెందిన ధీరజ్ సింగ్ ఠాకూర్ కుటుంబంలో అందరూ న్యాయమూర్తులే. సుప్రీంకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ తీర్థసింగ్ ఠాకూర్ ధీరజ్ సింగ్ ఠాకూర్ సోదరుడు.

## డా.కత్తి పద్మారావు కి ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలి

### జన్మదిన వేడుకలలో వక్తల డిమాండ్



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ దళిత ఉద్యమ నిర్మాత ,మహా కవి,రచయిత ,అభినవ అంబేద్కర్ డా.కత్తి పద్మారావు కు భారతరత్న ఇవ్వాలని పలువురు సామాజిక వేత్తలు,దళిత మహాసభ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన 70 వ జన్మదిన వేడుకలకు సంబంధించి దళిత మహాసభ నాయకులు కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి పద్మారావు జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పద్మారావు జన్మదిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆరోగ్యశ్రీ ప్రత్యేఖాధికారి డా.యాదాల అశోక్ బాబు మాట్లాడుతూ పద్మారావు ఆశయాలు,రచనలు ముందుకు తీసుకు వెళ్లాలని బహుజనులందరికి శుభాకాంక్షలు తెలిపారు. కత్తి పద్మారావు కారంచేడు ,చుండూరు లో ఆధిపత్య కులాలు సృష్టించిన మారణహోమం చూసి చలించిపోయి తన ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి దళిత ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దళిత ఉద్యమానికి పునాది వేసి తన ఉపన్యాసాల ద్వారా ఎందరో దళిత నాయకులకు స్ఫూర్తిని నింపి ఉద్యమ నాయకులుగా తయారు చేసిన ఘనత పద్మారావుకు దక్కుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో పలువురు బహుజన సామాజిక వేత్తలు,దళిత మహాసభ నాయకులు పాల్గొని కత్తి పద్మారావు చేసిన సేవలను కొనియాడారు.

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.
వేతనం : 15,000/- P.M. + TA DA Actual
Forward applications through WhatsApp to the following no
AP Contact
9441503772, 9000621111
TS Contact
9154958315,8886022523
మాస్టర్ కీ TV ఛానల్

Sneha TV
NEWS IS RIGHT

## కార్పొరేటర్లు మండెపూడి.ఛటర్జీ డివిజన్లో ఎమ్మెల్యే.వెలంపల్లి చేతుల మీదుగారైన్ కోట్లు పంపిణి



. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం. జైన్ సమాజ్ వారి ఆధ్వర్యంలో 37వ డివిజన్లో పనిచేయుచున్న విజయవాడ నగరపాలక సంస్థ లో అధికారులకు, సిబ్బందికి 37వ డివిజన్ వాటర్ ట్యాంక్ నందు నిర్వహించిన రైన్ కోట్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు. రైన్ కోట్లను పారిశుద్ధ కార్మికులకు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మండెపూడి ఛటర్జీ , 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు, జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి , రాఘవరావు , మండలి శ్రీను , తదితరులు పాల్గొన్నారు

## నిత్య అన్నదానముకు, హైదరాబాద్ కి చెందిన దాత.విరాళముగా చెక్కు చైర్మన్ కి అందజేశారు



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం,: నందు ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానము పధకంనకు శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-73 కి చెందిన దాత గుబ్బ చంద్రశేఖర్. రూ. 2,00,000/-ల ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు ని కలిసి దేవస్థానమునకు విరాళముగా చెక్కు రూపములో అందజేసినారు. ఆలయ అధికారులు దాతకు అమ్మవారి దర్శనము కల్పించిన అనంతరము ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా చైర్మన్ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో చైర్మన్. ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బచ్చు మాధవీ కృష్ణ, కేసరి నాగమణి, చింకా శ్రీనివాసులు. పాల్గొన్నారు.

## మధ్య తరగతి విద్యార్థికి ఆర్థిక సాయం అందించిన జనసేన పార్టీ నాయకులు

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ ,నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ చేతుల మీదుగా



పెద్దలు జనసేన పార్టీ నాయకులు నాంచారయ్య కేబీఎన్ కళాశాలలో చదువుతున్న. విద్యార్థినికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో. పులిచేరి రమేష్.. రాము గుప్త..

## ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యత

**కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**



కనిగిరి :ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ను పురస్కరించుకొని ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిని రక్షించడానికి ప్రకృతి సహజ వనరులను అయిన నీరు, గాలి, నేల, శక్తి, వృక్షసంపద, ఖనిజాలు మరియు జంతు వంటి వివిధ సహజ వనరులను రక్షించడం ఈ రోజును పాటించడం వెనుక ప్రధాన లక్ష్యం అని అన్నారు. పర్యావరణాన్ని, పచ్చదన్నాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. పరిశ్రమలు వెదజల్లే వాయు, జల కాలుష్యంతో వాతావరణంలో సమతుల్యత దెబ్బ తిని ప్రకృతి వైపరీత్యాలు సంభవించి సునామీలు, భూకంపాలు వంటివి వస్తాయన్నారు. ప్రజలందరూ తమ భాద్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపు నిచ్చారు. ప్రకృతిని రక్షిద్దాం భావితరాలకు మంచి భవిష్యత్తు ఇద్దాం అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటాలని ఎంపీడీవో మల్లికార్జున రావు సూచించారు. అడవులు, జల వనరులు క్రమేపీ తగ్గిపోతున్నాయి అని బాధను వ్యక్తం చేసారు. మనుషులే కాకుండా సమస్త జీవులు కూడా సుఖంగా ఉండాలంటే ప్రకృతిని కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్ బి సి సి జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, ప్రభుత్వఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిసిపల్లి ఇంచార్జి మండల విద్యాధికారి జి.సంజీవ్, కనిగిరి మండల విద్యాధికారి 2 యు వి నారాయణరెడ్డి, ఎమ్మెస్సార్ బాలికల జూనియర్ కళాశాలప్రిన్సిపాల్ వెంకట రెడ్డి,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి,పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వెలుగురి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, వాసవి క్లబ్ నెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జాషువా స్మారక కళా పరిషత్ జాతీయ కన్వీనర్ గా దాసన్నగారి కృష్ణమూర్తి



అనంతపురం: పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ జాతీయ కన్వీనర్ గా అనంతపురానికి చెందిన మహాబోధి సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు దాసన్నగారి కృష్ణమూర్తిని నియమించారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక చైర్మన్ డా. పెద్దీటి యోహాను నియామక పత్రాన్ని అందజేశారు. సాహితీ కళా సంస్కృతిక రంగాల్లో విశేష సేవలందిస్తున్న ఈ సంస్థకు ఇటీవలే ఐ.యస్.ఓ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా సంస్థ కార్యకలాపాలను విస్తృతం చేయడంలో భాగంగా జాతీయ, రాష్ట్రస్థాయి కమిటీలను నియమించారు. ఇందులో భాగంగా దాసన్నగారి కృష్ణమూర్తికి జాతీయ కన్వినర్ గా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ విశ్వకవి గుఱ్ఱం జాషువా సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో తెలుగు వారిని గుర్తించి వారిద్వారా ఆయా రాష్ట్ర కమిటీలను నియమిస్థా మన్నారు. వీరి ద్వారా విద్యార్థి దశనుండే జాషువా సాహిత్యాన్ని పరిచయం చేస్తామన్నారు. విశ్వవిద్యాలయాల్లో జాషువా సాహిత్యంపై పరిశోధనలు విస్తృత మయ్యేలా చూస్తామన్నారు. జాతీయ అంతర్జాతీయ సదస్సులు నిర్వహిస్తామన్నారు. జాషువా ప్రభో ధించిన విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడమే మా లక్ష్యం అన్నారు. పీడిత వర్గ విముక్తి కోసం దశాబ్దాల క్రితమే సాహితీ సమరాన్ని సాగించిన అక్షరయోధుడు గుఱ్ఱంజాషువాకు భారతరత్న దక్కేవరకు పోరాడతా మన్నారు. తన ప్రతిభా సామర్ధ్యాలను గుర్తించి జాతీయ కన్వినర్ గా నియమించిన డా. పెద్దీటి యోహానుకు కృతజ్ఞతలు తెలియ జేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాషువా సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళతా మన్నారు. కృష్ణమూర్తి ని జాతీయ కన్వినర్ గా నియమించినందుకు ప్రముఖ సాహితీవేత్తలు, రచయితలు ఆచార్య బాలసుబ్రమణ్యం, ఆచార్య రాచపాలెం చంద్రశేఖరరెడ్డి, డా. పతికి రమేష్ నారాయణ, డా. శాంతినారాయణ, బండి నారాయణస్వామి, డా. మీసరగండ గేయానంద్, బిక్కి కృష్ణ, డా. తూముచర్ల రాజారామ్, డా. నేమకల్ రంగస్వామి, హెచ్. నాగలింగయ్య, దాసరి ఆదినారాయణ, తోట నాగరాజు, మధురశ్రీ, గంగిరెడ్డి అశ్వర్ధ రెడ్డి తదితరులు సాహితీ మిత్రులు అభినందనలు తెలిపారు.

# బుద్దుని మార్గమే ప్రపంచానికి శరణ్యం

అనంతపురం:బుద్ధ విహార్ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో నేడు బుద్ధ పూర్ణిమ సందర్భంగా అనంతపురం హౌసింగ్ బోర్డు కాలని బుద్ధ విహార్ పార్క్ నందు బుద్ధపూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పార్కునందున్న బుద్ధప్రతిమకు పూలతో అలంకరించి, అధ్యక్షులు డి. కృష్ణమూర్తి, కమిటీ పుల్లన్న, రామాంజనేయులు, మిద్దెరవీంద్ర,చే జ్ఞానదీపాలు వెలిగించగా, బుద్దిస్ట్ బాలకొండన్న త్రిరత్నాలు, పంచశీల పఠనం తో బుద్ధ పూర్ణిమ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. బుద్ధుడు జననం, తన జీవితంలో ఇల్లువదలి వెళ్లినరోజు, జ్ఞానోదయం కల్గినరోజు, మహాపరి నిర్వాణం చెందినది శుద్ధ వైశాఖ పౌర్ణమి రోజునే కావడం విశేషం. మనిషి ఏమి చేయకూడదో, ఎలా సంఘం లో జీవించాలో తెలిపేదే బౌద్ధం అనీ, ఈనాడు ప్రపంచం అనేక రకాలుగా స్వార్థం అశాంతి, దురాశ, రుగ్మతలతో బాధపడుతున్న కారణాలు మనిషి అజ్ఞానంలో కురుకుని పోవడం చూస్తున్నాము. వీటికి దూరంగా, వీటన్నిటి పరిష్కార మార్గమే బౌద్ధం అనీ వక్తలు తెలిపారు. చివరిగా బౌద్ధ ధ్యానగురువు డా. శివసాయి ప్రసాద్ చే సామూహిక ధ్యానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమిటీ నాయకులు విశ్రాంత తహసీల్దారు ఎస్వీ పుల్లన్న, ఎం ఎస్. రామాంజనేయులు, బుద్దిస్ట్ నాగప్పగారి ఆనందరాజు, సాకే తిరుపాలు, గుత్తి రమేష్, టూరిజం గైడ్, స్థానికులు పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి మిద్దె రవీంద్ర వందనసమర్పణ గావించి, అందరికీ స్వీట్లు పంచి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.

# మణిపూర్ అల్లర్లను అరికట్టటంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

**మణిపూర్ ఆకృత్యాలను వెంటనే అరికట్టాలి**

**నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**




పల్నాడు జిల్లా నరసరావుపేట జూలై 28 (ప్రజాపాలన ప్రతినిధి): మణిపూర్ అల్లర్లను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని మణిపూర్ ఆకృత్యాలను వెంటనే అరికట్టాలని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు శుక్రవారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. మణిపూర్లో మహిళల పై జరుగుతున్న అమానుష అత్యాచారాలను, ఆకృత్యాలను వెంటనే అరికట్టాలంటూ ముస్లిం మైనార్టీ సోదరులు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలో నిర్వహించనున్న శాంతి ర్యాలీనకు సంఘీభావంగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మణిపూర్ లో రెండు వర్గాల మధ్య జరిగిన అల్లరిలో ఎంతోమంది నష్టపోయారని ప్రాణాలు కోల్పోయారని అన్నారు అల్లా అండ్ ఆర్డర్ విఫలమైందని అన్నారు ఎంతోమంది మహిళలు అత్యాచారాన్ని గురయ్యారని ఎంతో బాధాకరమని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మణిపూర్ సంఘటనలో వెంటనే దోషులను శిక్షించాలని బాధితులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, డైరెక్టర్ సుజాత పాల్ ఎస్సీ ఎస్టీ మానిటరీ కమిటీ నెంబర్ న్యాయవాది మల్లెల అశోక్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనార్టీ నాయకులు మౌలాలి, సుభాని, భాష, ముస్లిం మైనార్టీ సోదరులు మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజా సంఘాలు మరియు పెద్ద ఎత్తున మహిళలు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ దురుద్దేశంతోనే సంజయ్ మిశ్రా పదవీకాలం పొడిగింపు : ఇండియా

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) డైరెక్టర్ సంజయ్ మిశ్రా పదవీకాలాన్ని పొడిగించడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఇడి డైరెక్టర్ పదవీకాలం పొడిగింపు రాజకీయ దురుద్దేశంతో తీసుకున్న చర్యగా ధ్వజమెత్తాయి. శుక్రవారం పార్లమెంట్ వెలుపల ఏర్పాటు చేసిన జాయింట్ మీడియా సమావేశంలో ప్రతిపక్షాలు మాట్లాడాయి. రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) ఎంపి మనోజ్ ఝా మాట్లాడుతూ.. చట్టవిరుద్ధమైనప్పటికీ సంజయ్ మిశ్రా పదవీకాలాన్ని పొడిగించారని అన్నారు. తప్పుడు కేసులతో ఇండియా కూటమి నేతలు లక్ష్యంగా దాడులు చేసేందుకు, కూటమిని బలహీనం చేసేందుకు కేంద్రం యత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాలతో ఇండియా కూటమిని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరుగుతోందని. మండిపడ్డారు. మరో వ్యక్తి లేరా, లేదంటే డిపార్ట్‌మెంట్ మొత్తం అసమర్థులతో నిండిపోయిందా అని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ప్రశ్నించిందని సమాజ్ వాది పార్టీ ఎంపి రామ్‌గోపాల్ యాదవ్ పేర్కొన్నారు. ఒకే వ్యక్తికి పదవిని కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని, ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసులలో ఇరికించేందుకు పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోందని ధ్వజమెత్తారు. మిశ్రా పదవీకాలాన్ని కేవలం నెలన్నర మాత్రమే ఎందుకు పొడిగింపు ఇచ్చారని, ఈ సమయంలో కేంద్రం ఏంచేయనుందని కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ప్రమోద్ తివారీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బీహార్, పశ్చిమబెంగాల్, జార?ండ్ ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు బిజెపి తీవ్రంగా యత్నించిందని, కానీ రాజకీయంగా విఫలమైందని అన్నారు. ఇప్పుడు విచారణ సంస్థలను వినియోగించుకుని ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు బనాయించాలనుకుంటున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్ష కూటమి ఇండియా ముందకు వచ్చిందని .. ఇక బిజెపి గద్దె దిగాల్సిందేనని స్పష్టం చేశారు.

## యలకల చలపతిరావు. డివిజన్లో.నూతన మంచి నీటి పైప్ లైన్ పనుల శంకుస్థాపనలో పాల్గొన్న..ఎమ్మెల్యే వెలంపల్లి





ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 56వ డివిజన్ పాతరాజరాజేశ్వరి పేట ఎర్ర కట్ట డౌన్ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న నూతన మంచి నీటి పైప్ లైన్ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేసిన మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు. అనంతరం ప్రజలు ఎదురుకొనుచున్న సమస్యలను పరిశీలించి ఆ సమస్యలనుపరిష్కరించవలసిందిగ అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 56 డివిజన్ కార్పొరేటర్ యలకల చలపతిరావు. మరియు. బాబు,గురునాయుడు,సుబ్రమణ్యం,పి రమేష్,పి రామారావు,మున్ని,పిల్లా లక్ష్మి, పావని,కరిం డివిజన్ నాయకులు కార్యకర్తలు నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు మొహరం శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



కనిగిరి: కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలకు సోదరులకు, సోదరీమణులకు కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మొహరం (పీర్ల పండగ) శుభాకాంక్షలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ సర్వమత సౌభ్రాతత్వంతో జరుపుకునే ఏకైక పండగ పీర్ల పండగని, పీర్లను వీధుల వెంట మేళ తాళాలతో, తప్పెట్ల ధ్వనాలతో ఊరేగిస్తూ ఎంతో సంబరంగా జరుపుతారని, దారపనేని పేర్కొన్నారు. పీర్లు గుండం లోకి వెళ్లి వచ్చిన తర్వాత గుమ్మటాలతో గ్రామంలో ఎన్ని చావిడీలు ఉన్నాయో అన్ని చావిడిల లోని పీర్లను ఊరేగిస్తూ ముజావర్లు గ్రామానికి పట్టిన చీడ ,పీడ తొలగిపోవాలని శ్లోకాల ద్వారా ప్రార్థిస్తారని దారపనేని తెలిపారు.

## చెవిలో కోరిక విన్నవిస్తే శ్రీఘ్రఫలితం అనుగ్రహించే బిక్కవోలు శ్రీలక్ష్మీగణపతిస్వామి



బిక్కవోలు: తొలిపూజలు అందుకునే గణపతిని ఆరాధించే క్రమంలో ఎన్నో రీతులు,విధానాలు ఉన్నట్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్వ తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం బిక్కవోలు గ్రామంలో స్వయంభూగా ఆవిర్భవించిన శ్రీలక్ష్మీగణపతిస్వామివారికి కూడా ప్రత్యేకత ఉంది. భక్తులు తమ కోరికలు స్వయంగా స్వామివారి చెవిలోవిన్నవిస్తే ధర్మబద్ధ, న్యాయసమ్మతమైన కోరికలకు శ్రీఘ్ర ఫలితం అనుగ్రహించి ఆదుకోవడం బిక్కవోలు గణపతి కృపావిశేషం. పదకొండు వందల సంవత్సరాల నాటి చరిత్ర కలిగి తొమ్మిదవ శతాబ్దంలో 849-892 సంవత్సరాల మధ్య తూర్పుచాళుక్యరాజు గుణగవర్ధనుడి కాలంలో ఆలయం నిర్మితమైనట్టు తర్వాత జరిగిన నవాబుల పరిపాలనలో జరిగిన ఆలయాల విచ్చిన్నంలో కోల్పోయిన ఎన్నో ఆలయాల్లో బిక్కవోలు ఉండటం తిరిగి 19 వ శతాబ్దంలో అరవై ఏళ్ల క్రితం ఒక భక్తుడికి స్వప్నదర్శనం ఇచ్చి తాను ఇక్కడే భూమిలో ఉన్నట్లు చెప్పడంతో త్రవ్వగా స్వామి బయల్పడగా పునఃప్రతిష్ట చేశారు. గజాననరూపంలో,ఏకశిలలో ఒక చేయి అభయహస్తంతో మరోచేత ఉండ్రాయి పట్టుకుని సుఖా సనంలో కూర్చున్న భంగిమలో దక్షిణావృతతొండంతో(కుడి),నాగాభరణం,నాగ యజ్ఞోపవీతం ,నాగమొలత్రాడు,బిళ్ళపంచకట్టుతో భూమిలో ఎంత లోతు నుండి ఉన్నారో అంచనాకు అందకుండా ఏటేటా పెరుగుతున్న రూపంతో భక్తులకు దర్శనమిస్తారు బిక్కవోలు గణపతి. ప్రతీ మాసంలో వచ్చే శుద్ధ చవితి రోజు లక్ష దూర్వా బిల్వార్చన,మూలమంత్ర జల,తర్పణ, హెూమాలు,11 రకాల విశేష ద్రవ్యాలతో ఏకాదశ రుద్రాభిషేకం, గణపతి,రుద్ర, చండీహెూమాలు, నవగ్రహారాధన, లింగార్చన,గణపతి చతురావృత తర్పణం,సుందరకాండ పారాయణ,సూర్యనమస్కారాలు వేదోక్తంగా, శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఆలయాల్లో రాజరాజేశ్వరీ,చంద్రశేఖర,గోలింగేశ్వర,పార్వతీదేవి, సుబ్రహ్మణ్యస్వామి,నంది,నవగ్రహాలను భక్తులు దర్శించవచ్చు. భక్తులు వారి వృత్తి,ఉద్యోగ,వ్యాపారాలు మరియు వారున్న రంగాల్లో ఉన్నతిని అడ్డుకునే విఘ్నములను తొలగించమని భక్తిశ్రద్ధలతో స్వామి చెవిలో చేసిన విన్నపంకు తక్షణ అనుగ్రహం అందించి తిరిగి దర్శనం అనుగ్రహిస్తూ ముఖ్యంగా వివాహం కానివారు,వివాహ ఆటంకాలను ఎదుర్కునేవారు,వివాహం అలస్యమైనవారు స్వామి కృపను పొంది ఆటంకాలను అధిగమించినవారు ఎందరో ఉన్నారు. బిక్కవోలు శ్రీలక్ష్మీగణపతి అభీష్టసిద్ధిప్రదాత,కలిలో భగవత్ కృపను కొద్దిపాటి శ్రద్ధాభక్తులు ఉంటే సులభంగా పొందవచ్చన్న రీతిలో కేవలం స్వామిని దర్శించి భక్తిశ్రద్ధలతో చెవిలో మన కోరిక చెబితే అనుగ్రహిస్తూ రక్షిస్తున్న బిక్కవోలు గణపతిని దర్శించి అనుభూతిని స్వయంగా పొంది తరించిన భక్తులు ఎందరో ఉన్నారు.

## మురుగు కాలువలు, రోడ్ల నిర్మాణంపై అధికార పక్షానికి చెందిన సభ్యులే కౌన్సిల్ సమావేశంలో గరం గరం...



నూజివీడు, జూలై28, ప్రజాపాలన ప్రతినిధి: మురుగు కాలువలు, రోడ్ల నిర్మాణంపై అధికార పక్షానికి చెందిన సభ్యులే కౌన్సిల్ సమావేశంలో గళం విప్పడంతో వాడి వేడిగా సమావేశం కొనసాగింది. నూజివీడు మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ అధ్యక్షతన శుక్రవారం సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కౌన్సిలర్లు నవుడు నాగమల్లేశ్వరరావు, గిరీష్ కుమార్ లు మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తుండగానే ముందు జాగ్రత్తగా డ్రైనేజీలలో పూడిక తీసి ఉంటే మురుగునీటి సమస్య ఉండేది కాదన్నారు. నేడు కురుస్తున్న వర్షాలతో రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తుందని వాపోయారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డాక్టర్ ఎంఆర్ అప్పారావు కాలనీ లో గడపగడపకు మన ప్రభుత్వం పర్యటనలో భాగంగా శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావుకు ప్రజలు వినతులు అందించినట్లు తెలిపారు. ప్రాముఖ్యత కలిగిన 50 రోడ్లలో గ్రావెల్ రోడ్లు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే ప్రతాప్ ఆదేశించినా అధికారులు పట్టించుకోకపోవడం పై ప్రశ్నించారు. కో ఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ కుమార్ స్పందిస్తూ కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. అవసరం అనుకున్న పనులకు మాత్రమే కాంట్రాక్టర్లు ముందుకు వచ్చి, అత్యవసరమైన పనులకు రారా అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లను బతిమిలాడే ధోరణి తమకు ఎందుకని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలు శ్రేయస్సు దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలో పనులు నిర్వహించాలని కోరారు. అధికారుల టార్గెట్ల కోసం పన్నుల వసూళ్లలో భాగంగా ట్రిపుల్ ఐటీ కి వెళ్లి రావలసిన బకాయిలు వసూళు చేస్తారే కానీ, ప్రజల అవసరాలపై అధికారులు ఎందుకు దృష్టిసారించరని నిలదీశారు. పలు అభివృద్ధి పనులకు సంబంధించి ఈ సమావేశంలో తీర్మానించడం జరిగింది.

## బి.సి.పాయింట్‌లలో డబ్బులు కట్టించినట్ల యితే సంబందిత వివోఏ,సీసీలపై చర్యలు



ఆగిరిపల్లి,జూలై28 ప్రజాపాలన (ప్రతినిధి):బిజినెస్ కరస్పాండెంట్( బి .సి)పాయింట్ లలో డబ్బులు కట్టించినట్లయితే సంబందిత వివోఏ ,సీసీలపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని ఏపీఎం బొలగానిరామకృష్ణ తెలిపారు. మండల కేంద్రమైన ఆగిరిపల్లి వైస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో శుక్రవారం వివో ఏ లకు రివ్యూ సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆగిరిపల్లి బ్రాంచ్ పరిధిలో ని 3 గ్రామాల్లోని బి సి పాయింట్ లలో జరిగిన అవకతవకలు గురించి ,వివో ఏ లకు తెలియజేసి బ్యాంకు ఋణాలను గురించి, ఏపీఎం మాట్లాడుతూ ఎస్ హెచ్ జి సభ్యులు తీసుకున్న ఋణాలు, ప్రతి నెల బ్యాంకులలో మాత్రమే చెల్లించాలని, ఎక్కడా కూడా బిసి పాయింట్ లలో కటించవద్ద ని తెలిపారు. బ్యాంకు ఋణాలు బ్యాంకు లలో చెల్లించకుండా బిసి పాయింట్ పర్సన్ వద్ద కట్టినట్టైతే అవకతవకలు జరిగే ప్రమాదం ఉందని ,కావునా సభ్యులు ప్రతినెలా మీటింగ్ ను ఏర్పాటు చేసుకొని, ప్రతి నెలా ఒక్క సభ్యురాలు చొప్పున ,బ్యాంక్ లో మాత్రమే జమచేసేలా వివోఏ లు, సి సి లు చూడాలని తెలిపారు. బ్యాంకు కు గ్రూపు లోను రికవరీ కట్టడానికి వచ్చిన సభ్యులతో బ్యాంకు లొనే ,రికవరీ డబ్బులు కట్టించుకునేలా చూడాలని ,యు బి ఐ బ్యాంకు ఆగిరిపల్లి బ్రాంచ్ మేనేజర్ ని కోరారు. లోన్ వివరాలు పాస్ బుక్ లలో సభ్యులు అడిగినప్పుడు, ప్రింట్ వేసేలా చూడాలని కోరగా , అందుకు మేనేజరు కూడా అంగీకారాన్ని తెలిపారని, అలాగే ఎస్ హెచ్ జి సభ్యులు బాంక్ ఋణాలు చెలించేందుకు, బ్యాంకు సిబ్బంది హెచ్ జి సభ్యులకోసం ప్రత్యేకంగా ,ఒక కౌంటర్ ను ఏర్పాటు చేయాలని , సమావేశంలో బ్యాంకు మేనేజర ను ఏపీఎం కోరగా ,అందుకు తమ పై అధికారులతో మాట్లాడి ప్రత్యేక కౌంటర్ పెటేలా చూస్తామని బ్యాంకు మేనేజర్ యం. జగన్మోహనరావు తెలిపారు. ఈ సమావేశంలో డి పి ఎం ఎల్ హెచ్ గ మాట్లాడుతూ వచ్చే సోమవారం , మామిడి తోటల రైతులతో మాంగో ప్రాసెస్సింగ్ సెంటర్ గురించి ,స్ఫూర్తి సంస్థతో మీటింగ్ సమావేశం ఉంటుందని, కావునా వివోఏ లు తమ ,తమ గ్రామాలనుండి రైతులను తీసుకోని రావాలని తెలిపారు. తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో స్త్రీనిధి ఋణాలను గురించి, సిఐఎఫ్ ఋణాలను గురించి, హౌసింగ్ ఋణాలను గురించి, అలాగే వివో ఏ లు, సీసీ లు ప్రతినెలా వివో మరియు హెచ్ జి సమావేశాలు 2సార్లు పెట్టాలని, ఎస్ హెచ్ జి గ్రూపులు రికవరీ డబ్బులు బ్యాంకు నందుమాత్రమే జమచెయ్యాలని,ఎక్కడా కూడా నగదు లావాదేవీలు జరపకూడదని ఏపిఎం తెలిపారు. ఈ సమావేశంలో యు బి ఐ ఎఫ్ఓకె అరవింద్ స్త్రీనిధి మేనేజర్ గోపినాద్ , ప్రసాద్ , సీసీలు వెంకటరత్నం, లక్ష్మి, అరుణకుమారి, సిబ్బంది రాంబాబు, రజిత, అన్ని గ్రామాల ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రూ. 15వేలు నష్టపరిహారం చెల్లించాలి: మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : అకాల వర్షానికి రైతులు వరి పోలాలు దెబ్బతిని అనేక ఇబ్బందులు పడుతుంటే వాటిని కనీసం పట్టించుకోకుండా మాజీ మంత్రి, కొడాలి నాని సోల్లు కవుర్లు చెప్పుకంటు తిరగడం బాధకరమాని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గుడివాడ నియోజవర్గంలోని నందివాడ, రూరల్ మండలం, గుడ్లవల్లేరు మండలంలో అకాల వర్షాలకు 40వేల ఏకారాలు నీట మునిగిపోయన్నారు. జిల్లా కలెక్టర్ నేడు కాల్వల పనులు వెంటనే పూర్తిచేయాలని కోరడం చూస్తుంటే హాస్యస్పందంగా ఉందన్నారు. మే నెలలోనే కాల్వలు, మేజర్ డ్రైనుల్లు, సీల్ట్‌ల తొలగింపు చేయకుండ నేడు కలెక్టర్ హడవుడి చేయాడం ఎమిటని ప్రశ్నించారు. గతంలో కాల్వల పనుల కోసం వేసిన టైండర్లను రద్దు చేసి మంత్రి జోగి రమేష్, మాజీ మంత్రి కొడాలి నానిలు కమిషన్ల కోసం నూతనంగా టైండర్లు పిలవడం వల్ల రైతులు నష్టపోయరన్నారు. గుడివాడ నియోజవర్గంలో 40వేల ఏకరాల రైతులకు వెంటనే నష్టపరిహారం రూ. 15వేలు ఇవ్వలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలసి పోరాటం చేస్తామాని హెచ్చారించారు. ఈ సమావేశంలో పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గరావు, పొట్లూరి వెంకటకృష్ణారావు, నాయకులు పోలాసి ఉమా, మజ్జాడ నాగరాజు, యార్లగడ్డ సుధారాణి, కంచర్ల సుధాకార్, షయ్యద్ జబీన్, వేమూరి సుజాత, షణ్ముకం, తదితరులు పాల్గొన్నారు.

## అల్ ఇండియా పవర్ లిఫ్టింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించిన కోచ్ - స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి



గుడివాడ : ఇటివల విజయనగరంలో జరిగిన అల్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటిలలో స్టేడియం కోచ్ మారెళ్ళ వెంకటేశ్వరవరావు పాల్గొని వెండి పతకం సాధించడం అభినందనీయమాని ఎన్‌టిఆర్ కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో 105 కేజీల శరీర బరువు విభాగంలో 405 కేజీల బరువునెత్తి కోచ్ వెంకటేశ్వరరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బోగ్గవరపు తిరపతయ్య, కిలారపు రంగబాబు, దొప్పలపూడి రవికుమార్, నెరుసు శేషగిరిరావు, వల్లభనేని లక్ష్మీకృష్ణప్రసాద్, చింతా రఘబాబు, మేనేజర్ సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో మోకాళ్ల లోతు నీళ్ళలో దిగి నిరసన తెలిపిన జనసేన నాయకలు



గుడివాడ : జగనన్న కాలనీలో పర్యటించిన జనసేన నేతలు, మోకాళ్ళ లోతు నీళ్లలో దిగి నిరసన తెలిపారు. శుక్రవారం స్థానిక జగనన్న కాలనీలో ఉన్న పరిస్థితిని జనసేన నాయకలు పాలంకి సారథి అధ్వర్యంలో పర్యటించి ఆ ప్రాంతంలో ఉన్న నీటిలోకి దిగి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సారథి మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే లబ్ధిదారులు కష్టాలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాలనీ మెరక పనులు చేపట్టిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని బినామీలు ప్రభుత్వం నుండి పూర్తి డబ్బు చేసి తీసుకొని, సగం మేరక పనులు చేపట్టడం వలన నేడు కాలనీ ముంపునకు గురవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కరీం, మురళి తదితరులు పాల్గొన్నారు.

## మున్నేటి ప్రవాహంతో అధికారులను అప్రమత్తం చే సిన సర్పంచ్ వేల్పుల పద్మకుమారి



పెనుగంచిప్రోలు జూలై 28 ప్రజా పాలనప్రతినిధి: గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, రవికుమార్ దంపతులు మున్నేటి ప్రవాహాన్ని పరిశీలి స్తూ, ఏదైనా ప్రజలకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఉంటే వారిని అప్రమత్త%శీ% చేయాలనే ఉద్దేశంతో నిద్రాహారా లు మాని, పోలీస్ సిబ్బందితో కలిసి తమ బాధ్యతను నిర్వహిస్తున్నటువంటి విషయం నిజంగా అభినంద నీయమే..గత రెండు రోజులుగా వరద ఉధృతిని గమ నిస్తూ నందిగామ సబ్ డివిజన్ ఏసిపి జనార్ధన్ నా యుడు,సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్,మండల రెవె న్యూ తహసిల్దార్ లక్ష్మీ కళ్యాణి, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఇం జ%శీ% చెన్నకేశవరావు, పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కనకదుర్గ ప్రసాద్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాం కుమార్, దేవస్థానం కార్యనిర్వాహణా ధికారి రమేష్ నాయుడు కలిసి వివిధ శాఖల అధికా రులను సమన్వయం చేసుకుంటూ జగ్గయ్యపేట శాసనసభ్యులు ప్రభుత్వ సామినేని ఉదయభాను సూచనలతో ఆదేశాలతో, ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు రాకుండా గడప గడప కు వెళ్లి ప్రజలను పరా మర్శించినటువంటి పరిస్థితి, వారికి దేవస్థానం సౌజ న్యంతో భోజన ఏర్పాట్లు చేశారు.

## ఇద్దరు ఉన్నతాధికారులకు హైకోర్టు నోటీసులు.. స్పందించిన మంత్రి బొత్స

అమరావతి: కోర్టు ధిక్కరణ కేసులో ఇద్దరు ఉన్నతాధికారులకు ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇటీవల విజయనగరం జిల్లా కురుపాంలో జరిగిన అమ్మఒడి సభకు విద్యార్థులను తరలించడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది..విద్యార్థుల విషయంలో అధికారులు నిబంధనలు ఉల్లంఘించారని పిటిషనర్ తరఫు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం స్పందిస్తూ.. విద్యార్థులను రాజకీయ సభలకు తరలించడం చట్టవిరుద్ధమని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఏపీ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్, హెూంశాఖ కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు 4 వారాలకు వాయిదా వేసింది. అయితే ఇద్దరు ఉన్నతాధికారులకు హైకోర్టు నోటీసులు ఇవ్వడంపై ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు. అమ్మ ఒడి సభకు విద్యార్థులు, తల్లిదండ్రులు రావడం తప్పు కాదన్నారు. లేదంటే ఇలాంటి కార్యక్రమాలకు సినీ నటులు వస్తారా? అని ప్రశ్నించారు.

## విజ్ఞాన్ నిరులాలో ఘనంగా లావు రత్తయ్య జన్మదిన వేడుకలు



గుంటూరు జిల్లా. గుంటూరు. జూలై 28 (ప్రజాపాలన ప్రతినిధి)గుంటూరు, పలకలూరు రోడ్ లోని విజ్ఞాన్ ప్రాంగణం లో విజ్ఞాన్ సంస్థల అధినేత డా.లావు రత్తయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. విజ్ఞాన్ హై స్కూల్ బాల బాలికల నృత్య విన్యాసాలతో మొదలైన ఈ వేడుకలో విజ్ఞాన్ విద్యా సంస్థల శ్రేయోభిలాషి కూర్మనాధం గారు మాట్లాడుతూ.. పదుల సంఖ్య లో వివిధ విద్యాలయాలు స్థాపించి ఎన్నో వేల విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న రత్తయ్య పూర్ణయుష్షులై వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం విజ్ఞాన్ విద్యార్థులంతా రత్తయ్య ఆశయాలు నెరవేరుస్తామని ప్రతిజ్ఞ చేసారు. అనంతరం లావు రత్తయ్య మాట్లాడుతూ.. తన శ్రేయస్సు కోరే వేల మంది విద్యార్థుల శుభాకాంక్షలే తనకు అసలైన జన్మదిన కానుకలని తెలిపారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనాల మధ్య రత్తయ్య కేక్ కట్ చేసి విద్యార్థులకు అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో విజ్ఞాన్ విద్యా సంస్థల ఉపాధ్యక్షురాలు లావు రుద్రమదేవి, విజ్ఞాన్ నిరుల ప్రిన్సిపాల్ పి. రాధిక, విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. అనురాధ, విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై . వి రావు, విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని రత్తయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వై.ఎన్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



నరసాపురం, జూలై 28 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక వై.ఎన్ కళాశాల హెచ్ ఆర్ డి సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం అరబిందో ఫార్మా స్యూటికల్ కంపెనీ వారిచే ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపిక కార్యక్రమంలో కార్యక్రమానికి అరబిందో కంపెనీ హెచ్ ఆర్ మేనేజర్ టీవీఎస్ స్వరూప్ హాజరై విద్యార్థులకు ముఖాముఖి నిర్వహించి ఎంపిక చేశారు. వై.యన్ కళాశాల బిఎస్సి విద్యార్థులతో పాటు పరిసర ప్రాంతాల నుండి వివిధ కళాశాలలకు చెందిన 49 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ ఎంపిక కార్యక్రమంలో పాల్గొనగా వారిలో 24 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఎంపికైన వారు హైదరాబాద్, విశాఖపట్నం లోని అరబిందో ప్లాంట్ నందు పనిచేయవలసి ఉంటుందని స్వరూప్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏపివి. అప్పారావు అద్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, బెజవాడ వెంకటరత్నం, డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, సిహెచ్ రవికుమార్, సారంగపాణి, మారుతీరావు తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన కళాశాల విద్యార్థులకు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చిన్నమిల్లి సత్యనారాయణ రావు, పోలిశెట్టి రఘురామారావులు అభినందనలు తెలిపారు.




AMBEDKAR RAJANEETHI MOVEMENT INDIA

జై భీమ్

పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.

గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్‌ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.

ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.

మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 29, జులై 2023

# దగ్ధమవుతున్న రాజధర్మం...!

గుజరాత్ మతోన్మాద మారణకాండ (2002) అనంతరం టెలివిజన్ చర్చల్లో ఆ ఘోర ఘాతుకం ప్రస్తావనకు వచ్చినప్పుడల్లా బిజెపి ప్రతినిధులు తప్పక ఒక ఎదురు ప్రశ్న వేసేవారు: '1984 సిక్కుల ఊచకోత మాటేమిటి?'. ఈ ఎదురు వాదనకు కాంగ్రెస్ ప్రతినిధులు ఆత్మరక్షణలో పడేవారు. ఇప్పుడు మణిపూర్ ఘటనలపై ప్రశ్నాస్త్రాలకు కూడా బిజెపి అదే విధంగా, అయితే భయగ్రస్తంగా, ప్రతిస్పందిస్తోంది : బెంగాల్ ఎన్నికల్లో మితిమీరిన హింసాకాండబీ రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లలో మహిళలపై అత్యాచారాల విషయమేమిటి?'. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం మణిపూర్ విషయమై ఆక్షేపణలు, ఆరోపణలకు ఇదే విధంగా ప్రతిస్పందించారు. ఆ ఈశాన్య భారత రాష్ట్రంలో మానవత ఆర్తనాదం చేస్తున్నప్పటికీ ఆయన ఎంతకూ విన్పించుకోనే లేదు కదా. గత మే 4న మణిపూర్‌లోని ఒక గ్రామంలో ఇద్దరు మహిళలను నగ్నంగా నడిపించిన విడియో వైరల్ అయిన తరువాతనే మోదీ తన మౌనాన్ని వీడారు. ఆ అనాగరిక ఘటనను ఖండిస్తూనే ప్రతిపక్షాల పాలనలో ఉన్న రాష్ట్రాలలో మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలతో దానికి పోలిక పెట్టారు. ఇదేమి వాదన? ప్రధానమంత్రి పదవిలో ఉన్న నాయకుడు సైతం ఇలా మాట్లాడడంలో ఔచిత్యమున్నదా? తప్పు జరిగినప్పుడు తప్పు జరిగిందని అంగీకరించాలి. అలా కాకుండా అటువంటి ఘోరాలు మీ పాలనలో జరగలేదా అని ఎదుటి పక్షం వారిని ప్రశ్నించడం సరి కాదు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో మణిపూర్ ప్రభుత్వ క్షమార్హం కాని అలక్ష్యాన్ని కప్పిపుచ్చేందుకే ప్రధానమంత్రిగానీ, ఇతర బిజెపి ప్రతినిధులుకాని అలాంటి వాదన చేస్తున్నారు. అయితే అది రాజకీయంగా లోపభూయిష్ట, నైతికంగా నిరర్థకమైన వాదన. సరే, ప్రధానమంత్రి ఎత్తి చూపిన ప్రతిపక్షాల పాలిత రాష్ట్రాలలోని ఘటనల వైనాలను చూద్దాం. నిజమే, బెంగాల్‌లో ఇటీవలి పంచాయత్ ఎన్నికలలో అడ్డూ అదుపులేకుండా హింసాకాండ జరిగింది. దానిని ప్రతీ ఒక్కరూ ఖండించి తీరాలి. మూడు దశాబ్దాలకు పైగా లెఫ్ట్ ఫ్రంట్ పాలనలో జరిగిన హత్యాకాండతో ఇటీవలి అల్లర్లు, అరాచకాలను పోల్చడం ద్వారా ఎన్నికల సమయాలలో హింసాకాండ సాధారణమేనని మమతా బెనర్జీ ప్రభుత్వం సమర్థించుకోవడానికి ప్రయత్నించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. కాంగ్రెస్ పాలనలో ఉన్న రాజస్థాన్‌లో సైతం మహిళలపై నేరాలు ఆందోళనకరంగా పెచ్చరిల్లుతున్నాయని 'నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో' గణాంకాలు ధ్రువీకరిస్తున్నాయి. అయితే అటువంటి కేసులలో శీఘ్రగతిన చార్జిషీట్స్ దాఖలు చేయడమనేది గణనీయంగా మెరుగుపడిందని కూడా ఎన్‌సిఆర్‌బి సమాచారం స్పష్టం చేసింది. మైనర్ బాలికలపై అత్యాచారాల విషయంలో ఛత్తీస్‌గఢ్ (ఇదీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రమే)లో మైనర్ బాలికలపై అత్యాచారాలు చాలా అధికంగా జరుగుతున్నాయని ఎన్‌సిఆర్‌బి నివేదిక–2021 వెల్లడించింది. అయితే ఆ అమానుషాలకు పాల్పడుతున్న వారిని చట్టం నుంచి కాపాడేందుకు ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా ప్రయత్నిస్తున్నది అనేందుకు ఎటువంటి సాక్ష్యాధారాలు లేవు. ఈ వాస్తవాల దృష్ట్యా మణిపూర్ ఘోరాలకు ఇతర రాష్ట్రాలలో సంభవిస్తున్న అదే విధమైన నేరాలతో పోలిక చూపడం సరికాదు. మహిళలను నగ్నంగా గ్రామ వీధులలో నడిపించిన పైశాచిక చర్యకు పాల్పడిన దౌర్జన్యపరులపై చర్య చేపట్టేందుకు మణిపూర్ ప్రభుత్వానికి 77రోజులు పట్టింది! ఇంచుమించు మూడునెలలుగా ఆ రాష్ట్రంలో హింసాత్మక అల్లర్లు చోటు చేసుకుంటున్నాయి. ఆ ఘటనలలో చాలా వాటిపై ఎఫ్ఐఆర్‌లు 'అజ్ఞాత వ్యక్తుల'కు వ్యతిరేకంగా మాత్రమే దాఖలయ్యాయి! ఆ భయానక నేరాలకు బాధ్యులైన వారిలో చాలా కొద్దిమందిని మాత్రమే అరెస్ట్ చేశారు. పోలీస్ స్టేషన్ల నుంచి తుపాకులను ఆందోళనకారులు అపహరించుకుపోతున్నా పోలీసు సిబ్బంది నిస్సహాయంగా ఉండిపోతున్న రాష్ట్రమది. ఒక సామాజిక సముదాయం వారిని 'ఉగ్రవాదులు' అని ముఖ్యమంత్రే స్వయంగా ఆరోపించిన రాష్ట్రమది. పైగా మహిళలను నగ్నంగా నడిపించిన ఘటనల లాంటివి వందల సంఖ్యలో సంభవించినట్టు ముఖ్యమంత్రి యథాలాపంగా వ్యాఖ్యానించారు! మణిపూర్‌లో ఉన్నది పక్షపాత రాజ్య వ్యవస్థ, సందేహం లేదు. ఇప్పుడు పెచ్చరిల్లుతోన్న జాతుల ఘర్షణలో ప్రభుత్వం ఒక వర్గం కొమ్ము కాస్తోంది. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇదొక సాటిలేని అసాధారణ పరిణామం. దీనిని, మహిళలకు వ్యతిరేకంగా జరుగుతోన్న నేరాలతో ముడి పెట్టడం గర్హనీయం. అటువంటి పోలికతో సిద్ధించే ప్రయోజనం శూన్యం. ఒక సరిహద్దు రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర సంక్షోభాన్ని పరిష్కరించేందుకు అటువంటి తప్పుడు దృక్పథం తోడ్పడదు గాక తోడ్పడదు. గత కొద్ది నెలలుగా మణిపూర్‌లో మనం చూస్తున్నదేమిటి? పరస్పరం భయపడుతున్న సామాజిక సమూహాల మధ్య మానసిక, భౌగోళిక వేర్పాటుతనం. ఈ సామూహిక వైమనస్యత ఎంత తీవ్రంగా ఉందంటే మెయితీలు, కుకీలు ఒక ఉమ్మడి భౌతిక ప్రదేశంలో కలిసి జీవించడమనేది దాదాపుగా అసాధ్యమైపోయింది.. మెయితీలు ఇంకెంత మాత్రం కొండ ప్రాంతాలలో జీవించలేరు. కుకీలు ఇంఫాల్ లోయలో నివశించలేరు. ఈ జీవన అగాధాలు చాలా క్రూరమైనవి. జాతి భద్రత, రాష్ట్ర పాలన, రాజకీయ ప్రక్రియలకు సవాళ్లుగా అవి పరిణమిస్తున్నాయి. మణిపూర్ ప్రజల మధ్య ఘర్షణలను దేశంలోని ఇతర ప్రాంతాలలో సంభవిస్తున్న ఘటనల వంటివేనని భావిస్తే ఆ సవాళ్లను సమర్థంగా ఎదుర్కోలేం. అవి అపరిష్కృతంగా ఉండిపోవడం ఖాయం. మణిపూర్‌లోని విషమ పరిస్థితిని దశాబ్దాల క్రితం కశ్మీర్ లోయ నుంచి కశ్మీర్ పండిట్‌ల సామూహిక నిష్క్రమణలతో పోల్చవచ్చునేమో?! పాకిస్థాన్ తోడ్పాటుతో ఇస్లామిక్ ఉగ్రవాదులు కశ్మీర్ లోయలో భీతావహ పరిస్థితులు సృష్టించి నిస్సహాయులు, నిరాయుధులు అయిన పండిట్‌లు వలసపోయేలా చేశారు. మణిపూర్‌లో పరిస్థితి మరింత తీవ్రమైనది. ఘర్షణ పడుతున్న మెయితీలు, కుకీలు సాయుధులు. వీరిలో కొంతమందికి సీమాంతర సంబంధాలు ఉన్నాయి. దేశ సరిహద్దుల ఆవలి వైపునుంచి వారికి అన్ని విధాల అండదండలు లభిస్తున్నాయి. ఇరువర్గాలూ నిర్దిష్ట ప్రాంతాలలో ప్రాబల్యం వహిస్తున్నాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే అవి తమ సొంత ప్రాంతాలలో, 'ఇతరుల'కు చోటు లేదని రాష్ట్రంలో అంతర్గత సరిహద్దులు సృష్టించుకున్నాయి. 2002 గుజరాత్ హింసాకాండతో కూడా మణిపూర్ ఘర్షణలకు పోలిక ఉన్నది. అహ్మదాబాద్ వీథుల్లో చెలరేగిపోయిన మూకలకు బజరంగ్ దళ్ లాంటి హిందూత్వ బృందాలు నాయకత్వం వహించాయి. మణిపూర్‌లో అరంబాయి తెంగోల్, మెయితీ లీపన్ మొదలైన తీవ్రవాద మెయితీ మిలీషియాలు ఇంఫాల్‌లో విద్వేషపూరిత హింసాకాండకు పాల్పడుతున్నాయి. 2002 మతోన్మాద మారణకాండ గుజరాత్‌లో హిందువుల, ముస్లింల మధ్య ఒక భౌతిక వేర్పాటును సృష్టించాయి. ఆ వేర్పాటుతనం ఇప్పటికీ కొనసాగుతోంది. గుజరాత్ లోని ఏ నగరంలోనూ హిందువులు అధికంగా ఉండే ప్రాంతాలలో ముస్లింలు స్థిరాస్తులను కొనుగోలు చేసే పరిస్థితి లేదు. ముస్లింలు తమ తమ వాడలకు పరిమితమవుతున్నారు. నగరాలలోనే కాదు పట్టణాలు, గ్రామాల్లో సైతం హిందువులు, ముస్లింలు నివసించే ప్రాంతాల మధ్య 'సరిహద్దులు' స్పష్టంగా కనిపిస్తున్నాయి. మణిపూర్ లోనూ మెయితీలు, కుకీల మధ్య ఇదే విధమైన పరిస్థితులు ఉన్నాయి.

# దేశాన్ని నగ్నంగా నడిపించిన వారు మన పాలకులా ?

కుకీ మహిళల్ని నగ్నంగా ఊరేగించిన అమానుష సంఘటన 2023 మే 4న జరిగితే, జులై 20న 78 రోజుల తర్వాత ఒకరిని అరెస్టు చేశారు. దేశ పరిపాలనా వ్యవస్థ పని తీరును ఇది ప్రతిఫలిస్తుంది. నిజానికి సీన్‌లో కనిపించేవారు దోషులే అయినా, వారిని ఉసిగొల్పిన పెద్దదోషులు వేరే ఉన్నారు. నోర్లు విప్పకుండా, నిర్లిప్తంగా ఘోరాలు జరగడానికి సహకరించిన రాష్ట్ర – కేంద్ర నాయకులే అసలు దోషులు! స్వతంత్ర భారతదేశంలో తొలిసారి జరిగిన ఈ సంఘటన, కేంద్ర, రాష్ట్ర నాయకత్వాన్ని అంటే డబుల్ ఇంజన్ సర్కార్‌ని ప్రశ్నించింది. బిజెపి పూర్తి మెజార్టీతో అధికారం చేపట్టినప్పటి నుండి దేశంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రజాస్వామ్య సంస్కృతిని ధ్వంసం చేస్తూ, హిందుత్వ సంస్కృతిని ప్రాచుర్యంలోకి తేవడంతో – దేశంలో మైనార్టీలకు భద్రత లేకుండా పోయింది. అంతే కాదు, అధికారంలో ఉన్నవారే అల్లర్లకు ఆజ్యం పోస్తున్నప్పుడు, మెజార్టీగా ఉన్న హిందువులకు కూడా రక్షణ లేకుండా పోయింది. అల్లర్లు మొదలయ్యాయంటే, అవి ఎటునుండి ఏ మలుపు తీసుకుంటాయో తెలియదు. అల్లర్లలో చిక్కుకున్న వారు ఏ మతస్తులైనా కావొచ్చు కదా? కొన్ని నెలలుగా మణిపూర్ మండిపోతుంటే ఈ దేశ ప్రధాని ఒక చిన్న మాట మాట్లాడలేదు. ఈ విషయంపై ప్రముఖ జర్నలిస్ట్ కరణ్ థాపర్ ఏమన్నారో చూడండి... "టర్కీ భూకంపానికి మన ప్రధాని స్పందించి ట్వీట్ చేస్తారు. గుజరాత్ తుపాన్ గురించి 'మన్‌కి బాత్'లో ప్రస్తావిస్తారు. కాని, మణిపూర్‌లో కొన్ని నెలలుగా జరుగుతున్న మారణకాండ గురించి ఎక్కడా ఏమీ స్పందించరు. అంటే ఈ దేశం ఏమి అర్థం చేసుకోవాలి? 1. ఆయనకు ఈ విషయం తెలియకపోవచ్చు. 2. విషయమంతా తెలిసినా, దాన్ని గుర్తించడానికి, వాటిపై స్పందించడానికి బాహుశా ఆయనకు ఆసక్తి లేకపోవచ్చు" అని! మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న హింసకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మద్దతు ఇస్తున్నాయని ఆరోపిస్తూ మిజోరమ్ బిజెపి ఉపాధ్యక్షుడు ఆర్. వన్‌రామ్ ఛూ ఆంగా తన పదవితో పాటు బిజెపి పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇంఫాల్‌ను సందర్శించారు కానీ, రాష్ట్రంలో చర్చి భవనాలను తగులబెట్టడాన్ని ఆయన తప్పు పట్టలేదు. చర్చిలను తగలబెడుతూ ఉంటే కేంద్ర ప్రభుత్వం ఖండించకపోవడం – భరించలేని బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు రాజీనామా చేసి బయటికి వెళ్ళిపోయాడు. పార్టీ ముఖ్యం కాదు, మానవత్వానికి ప్రాధాన్యమివ్వడం ముఖ్యం! అనుకుని ఉంటారు, వన్‌రామ్ ఛూ ఆంగా. ఉత్తర భారతదేశం వరదల్లో కొట్టుకుపోతూ ఉంటే, ఢిల్లీ ఎర్రకోట చుట్టూ నీళ్ళు నిలిస్తే, గాంధీ సమాధి సైతం నీట మునిగితే – దగ్గరుండి కాపలాదారు చూస్కోవాలి కదా? దేనికి ముందు ప్రాధాన్యత ఇవ్వాలి? దేనికి తరువాత ఇవ్వొచ్చు అనేది చూస్కోవాలి కదా? ఏదో అర్జంటు పని ఉన్నట్టు భారత ప్రధాని ఫ్రాన్స్‌కు వెళ్ళిపోతాడా? ఎక్కడికి వెళ్ళినా కొనుగోళ్ళకే కదా? అవి తరువాతైనా చేసుకోవచ్చు కదా? సరే ఇది అలా ఉండనిద్దాం! ఈ హిందుత్వ వాదులు ఏం కోరుకుంటున్నారూ? అంటే... భారత రాజ్యాంగం ప్రకారం అన్ని మతాలవారు





సమానమే కానీ, అధిక సంఖ్యాకులుగా ఉన్న హిందువులకు సమాజంలో అగ్రస్థానం దక్కాలి. వారే మొదటి స్థాయి పౌరులు. ఇక మిగతా వారంతా నోరెత్తకుండా రెండో స్థాయి పౌరులుగా పడి ఉండాలి. అంతే! ఆ కుట్రలో భాగంగానే, మిగతావారిని హిందువుల నుండి విడగొట్టి – చూపడానికే వారసత్వ చట్టాలు తెచ్చారు. దేశవ్యాప్తంగా వందల షహీన్‌బాగ్‌లు వెలిసి కేంద్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా నిరసించాయి. రైతు వ్యతిరేక చట్టాల్ని రైతులు తిప్పికొట్టిన విషయం కూడా మనం మరవకూడదు. ఎన్ని పరాభవాలు, పరాజయాలు ఎదురైనా మూరు?లు తమ పట్టుదలను వదలరు. అందుకు తాజా ఉదాహరణ యూనిఫాం సివిల్‌కోడ్. మతము – సంస్కృతి– దేశభక్తి అన్నింటినీ కలిపి దేశాన్ని 'హిందూ రాష్ట్ర'గా మార్చేయాలని ప్రభుత్వానికి వెనక ఉన్న ఆర్ఎస్ఎస్ పథకాలు రచిస్తోంది. అరవై ఏళ్ళుగా గత ప్రభుత్వం చేసిందీ? అని మోడీ తరచూ తన ప్రసంగాల్లో ప్రశ్నిస్తుంటారు. గత ప్రభుత్వాలు అరవైయేళ్లుగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ వస్తున్నాయని చెప్పడానికి మోడీజీయే ఒక పెద్ద ఉదాహరణ! ఒక రుజువు!! చదువుకోకపోయినా, రైల్వే స్టేషన్‌లో చాయ్ అమ్ముకుని బతికినా, భిన్నమైన ఆలోచనా ధోరణి గలవాడైనా... ఈ దేశ ప్రజలు అతన్ని ప్రధానిని చేశారు కదా? ప్రజాస్వామ్యంటే అదే... గత పాలకులు నిరంకుశులైతే మోడీ ప్రధాని అయ్యేవాడే కాదు. ముందు ఆ విషయం గ్రహించుకుంటే బావుండేది. అయినా ఆ స్థానానికి ఉన్న విలువను కాపాడలేక, రోడ్డుమీద భైఠాయిస్తాడు. తను వెంటనే బాటసింగారం డబుల్ బెడ్‌రూంలు చూడాలంటాడు. పార్లమెంట్ సమావేశాలు ఎగ్గొట్టి రావడం గొప్ప బాధ్యతగల పనా? ఎప్పుడు ఎక్కడ ఏ పని చేయాలో కనీస పరిజ్ఞానం కేంద్ర మంత్రులకే లేకపోతే ఎలా ? ఇది రాస్తున్న సమయానికి 2023 జులై 20న అన్ని టెలివిజన్ చానళ్ళలో ముగ్గురు మణిపూర్ కుకీ జాతి స్త్రీలను నగంగా వీధుల్లో నడిపించిన వీడియో కనిపించింది. కలవరపడ్డ దేశ ప్రజలు తల దించుకున్నారు. మతోన్మాదం నీడన జరిగిన రాజకీయాన్ని ఈసడించుకున్నారు. జాతీయ పతాకం అవనతమైనట్లయ్యింది. దేశం ప్రాభవం కోల్పోయింది. అంతకు ముందు రెండున్నర నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండకు ఈ పరేడ్ ఒక కొనసాగింపు. నగంగా నడిపించిన ఆ ముగ్గురు స్త్రీలలో ఒకరి భర్త సైనికుడు. దేశాన్ని రక్షించిన తను, తన భార్యను, తన గ్రామస్తుల్ని రక్షించుకోలేక పోయానని వాపోయాడు. భోరున విలపించాడు. ఆ ఏడుపు అతనొక్కడిదే కాదు, ఈ దేశంలో మనసున్న మనుషులందరిదీ... ఆ విషయాన్ని సుప్రీంకోర్టు వెంటనే సుమోటాగా స్వీకరించింది. మతాలవారీగా కులాలవారీగా ప్రజల్ని విభజించి, స్త్రీ శరీరాలను పావులుగా వాడుకునే దుష్ట రాజకీయాల్ని కేంద్ర ప్రభుత్వం అదుపులో పెట్టుకోలేకపో యింది. దేశ ప్రజల ముందు నిస్సిగ్గుగా బయటపడింది. 'ఇండియా'గా ఐక్యమైన విపక్షాలన్నీ మణిపూర్ వైఫల్యానికి దేశ ప్రధాని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి. పార్లమెంటు సమావేశాల తొలి రోజునే ప్రపంచ దేశాల ముందు నవ్వులపాలు కావడం ఆయన తప్పిదం!! అధికారంలో ఉన్నవారు ఎప్పుడైనా తామేం చేస్తున్నామని ఆత్మావలోకనం చేసుకోవడం మంచిది. ఏ ప్రభుత్వం ఏం చేసింది? ఏం చేయలేదూ? అన్నది ప్రజలు బేరీజు వేసుకుంటారు. అది వారి పని– నాయకులు తమ బాధ్యతల్ని తాము నిర్వహించుకుంటూ ఉంటే, ఇతరులను ప్రశ్నించొచ్చు. ఢిల్లీ పార్లమెంట్ సమావేశాలు (జులై 2023) ఎగ్గొట్టి కేంద్ర సహాయమంత్రి వచ్చి హైదరాబాదులో మణిపూర్ మారణహోమం గురించి చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టాయి.

కుకీ మహిళల్ని నగంగా ఊరేగించిన అమానుష సంఘటన 2023 మే 4న జరిగితే, జులై 20న 78 రోజుల తర్వాత ఒకరిని అరెస్టు చేశారు. దేశ పరిపాలనా వ్యవస్థ పని తీరును ఇది ప్రతిఫలిస్తుంది. నిజానికి సీన్‌లో కనిపించేవారు దోషులే అయినా, వారిని ఉసిగొల్పిన పెద్దదోషులు వేరే ఉన్నారు. నోర్లు విప్పకుండా, నిర్లిప్తంగా ఘోరాలు జరగడానికి సహకరించిన రాష్ట్ర – కేంద్ర నాయకులే అసలు దోషులు! స్వతంత్ర భారతదేశంలో తొలిసారి జరిగిన ఈ సంఘటన, కేంద్ర, రాష్ట్ర నాయకత్వాన్ని అంటే డబుల్ ఇంజన్ సర్కార్‌ని ప్రశ్నించింది. వారి మెదళ్ళ లోని అనాగరికతకు అద్దం పట్టింది. మణిపూర్ జనాభాలో 54 శాతానికి పైగా ఉన్న మైతీ కులస్థులకు కుకీ, నాగ గిరిజన తెగలకూ మధ్య బిజెపి తన రాజకీయ లబ్ధి కోసం చిచ్చుపెట్టింది. గిరిజన చట్టాలను అతిక్రమించి మైతీలను గిరిజనులుగా మార్చడానికి బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయి. కుకీ, నాగ తెగలు ప్రతిఘటించాయి. ఈ గిరిజన తెగల వారు క్రిస్టియన్లు. అందువల్ల మతోన్మాదులు ప్రభుత్వాల అండతో వారి ఇళ్లు, చర్చిలు ధ్వంసం చేశారు. వందల మందిని చంపేశారు. స్త్రీలపై అత్యాచారాలు చేశారు. రెండున్నర నెలలుగా అక్కడ మారణహోమం జరుగుతున్నా, రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాని, కేంద్ర హోంమంత్రి అందరికందరూ మౌనం వహించారు. అదుపు చేయడానికి ప్రయత్నించలేదు. అంతా అయిపోయాక దేశ ప్రధాని విభ్రాంతిని వ్యక్తం చేశారు. తన ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చి, ఒక రాజకీయ ప్రకటన చేశారు. దాన్ని మించిన అవివేకపు ప్రకటన మరొకటి ఉండదని దేశ ప్రజలు ఉడికిపోయారు. నిజాయితీగల మనుషులైతే నాయకులంతా రాజీనామాలివ్వాలి. మోడీజీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ గాయమైంది. ప్రధానిగా ఉన్నప్పుడు మణిపూర్ మండిపోయింది. ఎన్ని తప్పులు క్షమించినా, దేశ ప్రజలు బిజెపి ప్రభుత్వం చేసిన ఈ రెండు తప్పుల్ని ఎప్పటికీ క్షమించరు. మణిపూర్‌లో మహిళల శరీరాలు రాజకీయ రణాలకు యుద్ధభూములయ్యాయి. అయినా అధికార పార్టీలో ఉన్న మహిళలు ఎవరూ గొంతెత్తలేదు. అన్యాయాన్ని నిరసించలేదు. మానవీయ విలువల్ని తొక్కిపెట్టే రాజకీయాలు ఇంత నీచంగా ఉంటాయా? చివరిగా : తమలో నుంచి మానవత్వం, నిజాయితీగల నాయకుల్ని ఈ దేశ ప్రజల ఎప్పుడు తయారు చేసుకుంటారూ? ఈ చీకటి పాలనను ఎప్పుడు అంతం చేసుకుంటారూ ?

# కవి అంటేనే దేశం

అతని వాక్కులో
కడలి అలల సవ్వడి ఉంది
కవి కదా!
సూర్యుడికే అమ్మై
ఓహో వేకువ గీతం ఆలపిస్తూ..
కొత్త సృష్టికి ఊపిరి పోస్తూ..
కాలానికి చలనం నేర్పుతూ..
చలనమే ప్రకృతి సౌందర్యమంటూ
నీటి పరిమళమై
మట్టి రాగమై
మలయ మారుత వేగమై
అగ్నిపూల ప్రవాహమై
అక్షరానికి ధైర్యాన్ని
ఆయుధంగా ఇచ్చినవాడు
మనిషిని మహోన్నతంగా
ప్రేమించినవాడు
ప్రేమించడాన్ని గొప్ప కవిత్వంగా
మలుచుకున్న వాడు
ప్రేమే మానవ సంబంధాల
వెలుగని నమ్మినవాడు
అతడు దేశాన్ని ప్రేమించాడు
ప్రజలను ప్రేమించాడు
సమానత్వాన్ని, మానవత్వాన్ని
ప్రేమించాడు
ప్రశ్నను ప్రేమించాడు
పోరాటాన్ని ప్రేమించాడు
జ్ఞానాన్ని ప్రేమించాడు
అణచివేతల ద్వేషించాడు
అంటరానితనాన్ని ద్వేషించాడు
అవమానాలను ద్వేషించాడు
అసమానతలను ద్వేషించాడు
వివక్షతల్ని ద్వేషించాడు
బానిసత్వాన్ని ద్వేషించాడు
స్తబ్దతను ద్వేషించాడు
మూఢాంధకారపు అబద్దాలను ద్వేషించాడు
చలనాన్ని ప్రేమించాడు
గుణాత్మక మార్పును ప్రేమించాడు
అమ్మను ప్రేమించిన వాడు కదా!
భూమి భాషను ప్రేమించినవాడు కదా!
ఒక మహోన్నత సామాజిక విప్లవాన్ని
ప్రేమించాడు
అక్షర శ్రామికుడు
విశ్వ ప్రేమికుడు
బహుముఖ ప్రజ్ఞావంతుడు
అతని ముందు కాలమే
క్రమశిక్షణగా కదులుతుంది
అతని అక్షరాలు
ఆకాశ నక్షత్రాలు
విశ్వ చలన సూత్రాలు
కులం పునాదులు పెకలించే
ప్రత్యామ్నాయ దీపాలు
ఆత్మగౌరవ యుగాన్ని నిర్మించి
ఈ దేశం మాదని
ఈ అసమానతల దేశానికి
ఈ అణచివేతల సమాజానికి
సవాలుగా నిలిచిన
చారిత్రక యోధుడు
భారతదేశ పునరుజ్జీవనోద్యమ
సైనిక కవాతు అతడు
బౌద్ధ భారత నిర్మాణానికి
నీలిపతాకై నవాడు
జీవించడమే,
మనిషిని బతికించడమే
అన్నింటికంటే గొప్ప
ఘనకార్యమని
మనిషి ఈ దేశానికి వెలుగు
కావాలంటున్నవాడు
మానవతా దర్శనమే
సామాజిక ఔషధమని



చరిత్ర గతిని మలుపు
తిప్పగల నిర్మాత
మానవుడేనని,
మానవ జీవితమే
ప్రాకృతిక జ్వలనమని,
ప్రేమే జీవన సౌరభానికి
మూలసూత్రం అంటున్న
మానవ సంబంధాల కవి
ప్రకృతి కవి
కళాతత్వ సౌందర్య కవి
అమ్మ కవి
కవిఅంటేనే దేశం
అతడు యుగ కవి
విశ్వకవి
అతడే మన అభినవ అంబేద్కర్ డాక్టర్
కత్తి పద్మారావు

శిఖా – ఆకాష్
9381522247

## మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూలై 28 ప్రజా పాలన ప్రతినిధి: పురపా లక సంఘం కార్యాలయ ఆవరణలో శుక్రవారం ప్ర పంచ ప్రకృతి పరిరక్షణ దినాన్ని పురస్కరించుకొని శా సనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు పలు మొక్కలను నాటారు ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ భూమిపై జీవులు బతకాలంటే స హజ వనరులైన గాలి, నేల, నీరు, మొక్కలు, ఖనిజా లు, సహజవాయువులు సమ స్థితిలో ఉండాలని తెలి పారు. జనాభా పెరిగి, జీవన శైలిలో మార్పులొచ్చా యని.ప్రకృతిలో సమతుల్యత దెబ్బతిని అనారోగ్య సమస్యలు మొదలయ్యాయని, అందుకే భవిష్యత్తు తరాల శ్రేయస్సు కోసం సహజ వరులను పొదుపుగా వాడుకుంటూ, దుర్వినియోగం చేయకుండా ఆరోగ్య కరమైన పర్యావరణాన్ని సమాజానికి అందించే ది శలో అవగాహన పెంపొందించడం కోసం కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, ము న్సిపల్ కౌన్సిల్ మరియు కో- ఆప్షన్ సభ్యులు, స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డ్వాక్రా మహి ళలు పాల్గొన్నారు

## యానాది కాలనీ వాసులకు సొంతగా ఇల్లు నిర్మించి ఇస్తాం ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను హామీ

జగ్గయ్యపేట జూలై 28 ప్రజా పాలన ప్రతినిధి:గత కొద్ది రోజులుగా



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జగ్గయ్యపేట పట్టణంలోని పాలేరు పొంగి పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు జల మయ మ య్యాయి.దీంతో జగ్గయ్యపేట పట్టణం 24వ వార్డ్ యానాది కాలనీలోకి వరద నీరు ప్రవహించి పలువు రు నిరాశ్రయులయ్యారు.దీంతో స్పందించిన ఉదయ భాను గురువారం రాత్రి ముంపుకు గురయ్యే గృహాల బాధితులకు సహాయక చర్యలు చేపట్టారు.దగ్గరలో ఉన్న ఉర్దూ పాఠశాల నందు సుమారు 15 కుటుం బాలను తరలించి వసతి,భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు.శుక్రవారం ఉదయం యానాది కాలనీలో ప ర్యటించిన ఉదయభాను గారు బాధితులతో మాట్లా డారు.ప్రతి యేటా పాలేటికి వరదరావడంతో యానా ది కాలనీవాసులు గృహాలు ముంపుకు గురవుతున్నా యని నాయకులు అధికారులు రావడం సహాయక చర్యలు జరుగుతూ వస్తుంది అన్నారు.దీనికి శాశ్వత పరిష్కారంగా బలుసుపాడు రోడ్ లోని జగనన్న కా లనీ నందు బాధితులందరికీ స్థలాలు ఏర్పాటు చేసి తానే స్వయంగా సొంత ఖర్చుతో గృహాలు నిర్మించి ఇ స్తామని హామీ ఇచ్చారు.యానాది కాలనీ పాలేటి ఒ డ్డున ఉండడం వల్ల పట్టాలు ఇవ్వడం ఎప్పటికీ సా ధ్యం కాదన్నారు.కావున కాలనీవాసులంతా గృహాల కోసం స్థానిక కౌన్సిలర్ కు పేర్లు ఇవ్వాలని సూచిం చా రుఅనంతరం బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.

## సభ్యులు ఎక్కువ కట్టిన మాట వాస్తవమే



కారంపూడి..జులై28...ప్రజాపాలన.. ప్రతినిధి: వైయస్సార్ క్రాంతి పథకం సంబంధించి శ్రీనిధి లో ఎటువంటి అవకతవకలు జరగలేదని అధికారులు నిర్ధారించారు గత కొన్ని రోజులుగా కారంపూడి మండలంలోని శ్రీనిధిలో భారీ కుంభకోణం జరిగిందని కారంపుడి కి చెందిన ఆనిమేటర్ ఉమా ప్రమేయంతో ఇదంతా జరిగిందని కొన్ని పత్రికల్లో కథనాలు వచ్చాయి ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లా డిఆర్డిఏ అధికారులు విచారణకు ఆదేశించారు విచారణ జరిపిన శ్రీనిధి అధికారులు కారంపూడి మండలంలో శ్రీనిధిలో ఎటువంటి అవకతవకలు జరగలేదని తేల్చారు ఇది ఇలా ఉండగా లబ్ధిదారులు ఎక్కువగా డబ్బులు కట్టటం విషయంలో యానిమేటర్లు జాగ్రత్తగా పరిశీలించుకోవాలని నెల నెల శ్రీనిధి ఖాతాలను ఎంతెంత జమ అయితున్నాయో యానిమేటర్లు తెలుసుకొని మెలకువగా ఉండాలని అధికారులు యానిమేటర్ ను ఆదేశించారు. ఇదిలా ఉండగా యానిమేటర్ కు కొంతమంది గ్రామస్తులకు మధ్య విభేదాలు ఈ అసత్య ఆరోపణలకు కారణంగా మారాయని తెలుస్తుంది.

# ఘనంగా ప్రారంభమైన మహిళా శక్తి ప్రచార రథయాత్ర



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళా శక్తి రథయాత్ర ప్రారంభించిన రాష్ట్ర టిడిపి ఉ పాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అనంతరం కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి భోది రెడ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో వందలాది మంది మహిళలతో గ్రామమంతా పర్యటించి చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తు గ్యారంటీ, మహిళా శక్తి పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో ఇంటింటికి పర్యటించారు. మహిళా శక్తి తోనే రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పు రాబోతుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకురాళ్లు ఇంటి ఇంటికి తిరుగుతూ మహాశక్తి పథకాల కరపత్రాలను పంచుతూ రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వ ఆవశ్యకతను తెలియజేసినారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం తోనే మహిళా సాధికారత సాధ్యం అయిందని అన్నారు. తెలుగుదేశ ప్రభుత్వం మహిళలకు రక్షణ కవచంలా పనిచేసేదని కానీ ఈనాడు మహిళలు బయటకు వచ్చి స్వతంత్రంగా తిరిగే పరిస్థితి లేదని అన్నారు. అన్నీ విధాల మహిళలకు భారంగా మారిన వైస్సార్సీపీ ప్రభుత్వ అధికార పీఠాన్ని కదలగొట్టగల శక్తి మహిళలకు మాత్రమే ఉందని నెహ్రూ అన్నారు. మన సొంత కుటుంబాన్ని ఆర్థికంగా బలపరచడానికి మహిళ ఎంత శ్రమ పడుతుందో, అదేవిధంగా విచ్ఛిన్నం అయిపోయిన రాష్ట్ర భవిష్యత్తు ను కాపాడి రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి మహిళా శక్తి కృషి చెయ్యాలని జ్యోతుల నవీన్ అన్నారు. ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన పాపానికి మీరు అభివృద్ధి చేయకపోగా, గత అభివృద్ధి ని ఈ ప్రభుత్వం నాశనం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగుమండ లాలపార్టీ అధ్యక్షులు చదరం చంటిబాబు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, మంగ రౌతు రామకృష్ణ, కోర్పు సాయి తేజ, బుర్రి సత్తిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, క్లస్టర్ ఇన్చార్జిలు వీరం రెడ్డి కాశి బాబు, కన్నబాబు, అడపా భరత్, పైడిపాల సూరిబాబు, కుర్ల చిన్నబాబు, అడబాల భాస్కరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, తూము కుమార్, కాళ్ల దొంగబాబు, గోడె బాల, కోట సత్యవతి, నకిరెడ్డి సూర్యవతి, అనంతలక్ష్మి, ధర్మానందకుమారి, అమ్మాజీ, సత్యవేణి, రాపాక లక్ష్మి, చెక్క మరియా, అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వేలంకలో దోమాల గంగాధర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం,హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల



కిర్లంపూడి ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో మండల వైస్సార్సీపీ అధ్యక్షుడు దోమాల గంగాధర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చంటిబాబుకి ఘన స్వాగతం పలికారు. అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ధృవ పత్రాలను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యేని దోమాల గంగాధర్ ఏర్పాటు చేసిన గజమాలతో మహిళలు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు జగనన్న సురక్ష కార్యక్రమం గురించి ప్రజలకు వివరించారు. గంగాధర్ గ్రామాభివృద్ధికి నిరంతరం పాటుపడతాడని,ఆయనకి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా దోమాల గంగాధర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చంటిబాబు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో మరోకసారి ఎమ్మెల్యే చంటిబాబుని,సీఎం జగన్మోహన్రెడ్డిని ఆశీర్వదించాలని గంగాధర్ కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చదలవాడ బాబీ,మార్కెట్ కమిటీ చైర్మన్ జనపురెడ్డి బాబు,వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి,మండల సచివాలయాల కన్వీనర్ పెనగంటి రాజేష్,ఎంపీటీసీలు గుత్తుర్తి రమణ,గరగ గోవింద్,బండారు ప్రసాద్,సర్పంచులు అడబాల రామాంజనేయులు,అల్లు విజయకుమార్,కాలపురెడ్డి కాశీ విశ్వనాధం, రాయుడు బాబురావు,సచివాలయం కన్వీనర్లు అడబాల శ్రీను,నంది బాలక్రిష్ణ,చిట్టినీడి శివ,పీలా సుబ్రహ్మణ్యం, ఆడారి గంగబాబు,వైస్సార్సీపీ నాయకులు నీలగిరి చిట్టిబాబు,బేతాల భాస్కరరావు, బేతాల వీరబాబు,దోమాల కృష్ణజడ్జి దోమాల రాజా,నీలగిరి కాశీ, శెట్టి సోమరాజు, శెట్టి నాగేశ్వరరావు,ఎమ్మార్వో మాధవరావు,ఈవో పిఆర్డీ రామిశెట్టి వీర్రాజు,వీఏఓ కర్రి సాయి,సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## "జీవ వైవిధ్యం - ఆవశ్యకత " అంశం పై ఏ.పి. జీవ వైవిధ్య సంస్థ చైర్మన్ డా. బి.ఎం.కె.రెడ్డి

### "వార్తా రచన - నిర్ధారణ " అంశంపై సీనియర్ జర్నలిస్టు శ్రీ ఉడుముల సుధాకర రెడ్డి సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యం లో "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులతో పాటు, రాష్ట్రం లోని వర్కింగ్ జర్నలిస్టులకు నిర్వహిస్తోన్న ఆన్ లైన్ అవగాహనా తరగతుల్లో భాగంగా ఈ శనివారం (29-07-23)న , ఏ.పి. జీవ వైవిధ్య సంస్థ చైర్మన్ డా. బి.ఎం.కె.రెడ్డి ప్రత్యేక ప్రసంగం ఇవ్వ నున్నారని ఆ సంస్థ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. "జీవ వైవిధ్యం - ఆవశ్యకత " అనే అంశం పై శనివారం ఉదయం 9నుంచి 10 గంటల వరకు డా. బి.ఎం.కె.రెడ్డి ప్రసంగిస్తారని ఆ ప్రకటన లో చైర్మన్ పేర్కొన్నారు. "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే రోజు "వార్తా రచన - నిర్ధారణ " అనే అంశం పై సీనియర్ జర్నలిస్టు ఉడుముల సుధాకర రెడ్డి ఉదయం 8నుంచి 9 గంటల వరకు ప్రత్యేక ప్రసంగం ఇస్తారని, డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ గా తాము అధ్యక్షత వహిస్తామని, కోర్సు కోఆర్డినేటర్ ఎల్.వి.కె. రెడ్డి పరిచయ కర్తగా, మీడియా అకాడమీ కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు సమన్వయ కర్తగా వ్యవహరిస్తారని చైర్మన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మహాశక్తి పథకంపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న టిడిపి మహిళా నాయకులు



నూజివీడు, జూలై 28, ప్రజాపాలన ప్రతినిధి: మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దే ఉద్దేశంతో మినీ మేనిఫెస్టోలో మహాశక్తి పథకాన్ని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రూపొందించారని నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మహాశక్తి కార్యక్రమాన్ని, ప్రచార వాహనాన్ని ఆయన జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట తప్పను మడమ తిప్పను అంటూ 45 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారన్నారు. ప్రజాసంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్ రెడ్డి లా తమ అధినేత చంద్రబాబు వ్యవహరించరని, ఎటువంటి అప్పులతో సంబంధం లేకుండా సంపద సృష్టించి 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అందిస్తారన్నారు. ఇదేకాక సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు దీపం పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా ఇవ్వడంతో పాటు, తల్లికి వందనం పథకం కింద పాఠశాలకు వెళుతున్న ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15,000 రూపాయలు అందిస్తామన్నారు. అదేవిధంగా జిల్లాలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని సైతం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నెరవేర్చేందుకు చంద్రబాబు నాయుడు పథకాన్ని రూపొందించారన్నారు. ఇవేగాక మహిళలను మహారాణులుగా చేసేందుకు మరెన్నో పథకాలను రూపొందించి పూర్తిస్థాయి మేనిఫెస్టోలో ప్రకటించనున్నారని దీంతో తెలుగుదేశం మహిళలు చంద్రబాబుకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అనంతరం పట్టణంలోని 27 వార్డు గొడుగు వారి గూడెంలో మహాశక్తి పథకాన్ని వివరిస్తూ తెలుగు మహిళలు ప్రతి ఇంటింటికి వెళ్లి ఆడపడుచులకు బొట్టు పెడుతూ పథకం విశిష్టతలను వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు యనమదల ఉషారాణి, ఏలూరు పార్లమెంట్ అంగన్వాడి డ్వాక్రా కమిటీ సభ్యురాలు, కౌన్సిలర్ కొమ్మని విజయ, తెలుగు మహిళా నాయకురాలు గొల్ల దుర్గాదేవి, సయ్యద్ నజీమా, కౌన్సిలర్ తిరుమల శెట్టి సాధన లక్ష్మి స్రవంతి, జయలక్ష్మి, జొన్నలగడ్డ శివలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రెండో వ రోజు మధ్యాహ్న భోజన సమయంలో విద్యుత్ ఉద్యోగుల ధర్నా




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు జగ్గంపేట డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ ఉద్యోగులు డివిజన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పిఆర్సి ని అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ ఎన్ వి ఎస్ నాయుడు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఉద్యమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, జూనియర్ లైన్మెన్ లకు పదోన్నతులు కల్పించాలని, పి ఆర్ సి ని వెంటనే ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. 31వ తేదీన స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు వినతి పత్రాలు అందజేత నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమం ఇక్కడ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, ఈ ఆర్వో ఉద్యోగులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో జరుగుతున్న దాడులపై కేంద్రం చర్యలు తీసుకోవాలని నేడు శాంతి ర్యాలీ - పలువురు పాస్టర్లు, పార్టీల నాయకలు



గుడివాడ : మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను అరికట్టి శాంతిభద్రతలు నెలకొనెల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ 29వ తేది సోమవారం శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని పాస్టర్లు వేశపోగు విజయబాబు, జడ జాన్‌రాజు, ధనరాజు, బలసాని కొండయ్య, కంచర్ల సునీల్, ఎం.కిరణ్‌లు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక గుడ్‌మెన్‌పేటలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో వారు మాట్లాడతూ మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లపై దళిత నాయకలు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధాకార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించే శాంతి ర్యాలీకి అన్ని కులాలు, రాజకీయపార్టీల నాయకులు పాల్గొలన్నారు. శనివారం ఉదయం 9గం॥లకు స్థానిక కొతిబొమ్మ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి శాంతి ర్యాలీ బసుస్టాండు, నెహ్రుచౌక్‌ల మీదుగా ఆర్‌డివో కార్యాలయం వద్ద చేరుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని దళిత సంఘులు, అన్ని క్రైస్తవ సంఘులు, మానవత వాదులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తా చంటి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో రాష్ట్రం సుభీక్షం - మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్



గుడివాడ : జగనన్న సురక్షతో ప్రజల వద్దకే పాలన రావడం వల్ల, ప్రజలకు, విద్యార్థలకు ఉపయోగపడే 16 రకారల ప్రభుత్వం సర్టిఫికెట్లు సత్వరమే అందడం ప్రభుత్వం గొప్పతానికి నిదర్శనగా నిలుసుందని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు అన్నారు. శుక్రవారం స్థానిక 16వార్డులోని నూగలాపు కంప్లెక్సు వద్ద వార్డులోని లబ్ధిదారులకు వార్డు మాజీ కౌన్సిలర్ మదాసు వెంకటలక్ష్మీతో కలసి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు సర్టిఫికెట్లు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకలు, సచివాలయ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత :జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సతీమణి పి సుజాత




మచిలీపట్నం కలెక్టరేట్ జులై 28 ప్రజాపాలన :ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం లో భాగంగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఐఏఎస్ అధికారుల సతీమణుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టబడింది. ఇందులో భాగంగా ఉదయం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణం లో జిల్లా కలెక్టర్ సతీమణి సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, మహిళా జిల్లా అధికారులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సతీమణి మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు పెద్ద ఎత్తున 5 లక్షల 21,850 పైగా మొక్కలను నాటే కార్యక్రమం జరుగుతోం దన్నారు. మొక్కలే జీవనాధారం అన్నారు. మొక్కల వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తద్వారా భావితరాల వారికి మంచి బహుమతి అందించిన వారమవు తామన్నారు. అనంతరం సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మాట్లాడుతూ జిల్లాలో కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, లేఅవుట్లలో 30 వేల మొక్కలను పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందన్నారు. కేవలం మొక్కలు నాటడంతోనే సరిపెట్టకుండా పిల్లలను పెంచే విధంగా వాటిని సంరక్షించాలని శపథం తీసుకోవాలన్నారు. మహిళా సాధికారత లో భాగంగా మహిళా అధికారులు ఉద్యోగులచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని మహిళా అధికారులు ఉద్యోగులు అందరూ కూడా ముందుకు వచ్చి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని కోరడం జరిగిందన్నారు. ఆ ప్రకారం మహిళలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్క మహిళ ముందుకు వచ్చి ఒక మొక్క తీసుకుని వెళ్లి తమ ఇంటిలో నాటి కాపాడాలన్నారు. జిల్లాలో అటవీశాఖ భాగస్వామ్యంతో పచ్చదనం పెంపుదలకు పలు కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు తదుపరి వారు మహిళా అధికారులు ఉద్యోగులు అందరితో కలిసి పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లు, వృక్షో రక్షతి రక్షితః,చెట్లను పెంచు-ప్రగతిని పంచు వంటి పలు నినాదాలు చేశారు. తదనంతరం వారు నగరంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం-2 లో చిలకలపూడి పాండురంగ ఉన్నత పాఠశాలలో కూడా మొక్కలు నాటారు. అక్కడి విద్యార్థులతో మొక్కల వలన కలిగే ప్రయోజనాలను వివరింపజేశారు. విద్యార్థులతో కలిసి మొక్కలను పరిరక్షించాలని నినాదాలు చేయించారు. విద్యార్థులు బాగా చదువుకోవడంతో పాటు ప్రతి ఇంట మొక్కలు నాటి కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి ముడా విసి రాజ్యలక్ష్మి, డిఎస్ఓ పార్వతి, డీఈవో తెహారా సుల్తానా, ఏపీఎంఐపీ పిడి విజయలక్ష్మి, డి ఎస్ డి ఓ ఝాన్సీ ,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చంద్ర లీల, జిల్లా అటవీ అధికారి రాజశేఖర్, డి ఆర్ డి ఎ పి ఎస్ ఆర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిటిసి సీతాపతి అటవీ అధికారులు సుజాత,అరుణకుమారి పలువురు కలెక్టరేట్ మహిళా ఉద్యోగులు బ్రహ్మకుమారీలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితుల్ని మోసం చేస్తున్న వైసిపి ప్రభుత్వం



గోకవరం జూలై 28 ప్రజా పాలన: గోకవరం గ్రామంలో అసైన్డ్ భూములకు అర్హత కలిగిన దళిత, గిరిజనులు ఒక్కరూ లేరా ? పథకం ప్రకారం దళితుల్ని మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం.అసైన్డ్ చట్ట సవరణ వలన భూ కబ్జాదారులుకే మేలు!! మండలంలో మిగిలిన సీలింగ్ భూములు ఎందుకు పంచడం లేదు?తీవ్రంగా విమర్శించిన గునిపే భరత్. గత ప్రభుత్వాలు కూలి పని చేసుకుని జీవించే కటిక నిరుపేదలను రైతును చెయ్యాలని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఎసైన్డ్ భూములు పంచి కూలివాడిని రైతుగా చేసింది. కానీ ఈ వైసీపీ ప్రభుత్వం ఎసైన్డ్ చట్ట సవరణ వంకతో భూ కబ్జాదారులకు, బినామీ దారులకు మేలు చేసింది. సీఎం మాటలు ఒట్టి బూటకమని దీనివలన దళితులకు కొత్తగా ఉపయోగపడేది ఏమీ లేదని భరత్ దుయ్యపట్టారు. గోకవరంలో ఎస్సైన్డ్ భూమికి అర్హత కలిగిన దళిత, గిరిజనులు ఒక్కరూ కూడా లేరా? వీర్లంకపల్లిలో సర్వే నెంబరు : 637/2, 583/%ఖ, 583/దీ% లో సుమారు 10 ఎకరాలు భూమిని ధనిక సామాజిక వర్గానికి మరియు స్థానికేతరులకు నిబంధనలు ఉల్లంఘించి పంచడం చూస్తూ ఉంటే ఈ వైసీపీ ప్రభుత్వం దళిత, గిరిజనుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నట్లు ఖచ్చితంగా అర్థమవుతుంది. మండలంలో మిగిలిన ఎస్సైన్డ్ భూములు ఎందుకు పంచడం లేదు ? వైసీపీలో ఉన్న దళిత, గిరిజనుల్లారా! ఇప్పుడైనా గ్రహించండి .మీరు ఎంత వెట్టి చాకిరీ చేసిన సరైన సమయంలో మనల్ని ఈ ప్రభుత్వం ఎక్కడ పెట్టాలో అక్కడే పెడుతుంది. ఇప్పుడైనా నా మీద కౌంటర్ వెతికే కంటే ....మీ ఆత్మ సాక్షితో నిజం గ్రహిస్తారని... పొరపాటున మళ్ళీ ఈ ప్రభుత్వం వస్తే మనకు కట్టు బానిస బ్రతుకులే తప్ప! స్వేచ్ఛ ఉండదనీ....బానిస బ్రతుకు కావాలో? స్వేచ్ఛా వాయువులు కావాలో తేల్చుకోమని రాష్ట్ర టీడీపీ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష: చీఫ్ విప్ ముదునూరి



మొగల్తూరు, జులై 28 (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం మొగల్తూరు మండలం పాతపాడు, కేపిపాలెం సౌత్ సచివాలయాల వద్ద రోహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ14 కోట్లతో కాళీపట్నం నుండి పాతపాడు వరకు సీసీ రహదారిని నిర్మిస్తున్నామని సముద్రతీరం వెంబడి రహదారులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆఫీసుల్లో అందజేసే వివిధరకాల ధ్రువీకరణ పత్రాల జారీతో పాటు అర్హులకు సంక్షేమపథకాలు అందజేయడమే లక్ష్యంగా ప్రభుత్వమే వలంటీర్ల ద్వారా ఇంటింటా జల్లెడపడుతూ సర్వే నిర్వహించి వారికి సంబంధించిన వినతుల పరిష్కారంకోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన అన్నారు. గతంలో ఏప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం నిర్వహించలేదని దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పుట్టిన బిడ్డ నుండి వ్యక్తి మరణం తరువాత కూడా ప్రభుత్వం నుండి ధృవీకరణ పత్రం అవసరమని అత్యవసర పరిస్థితుల్లో వివిధ సమయాలలో ముఖ్యమైన ధ్రువపత్రాలకోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి ప్రజలు ఇబ్బందులు పడి సమయాన్ని వృదా చేసుకోకుండా ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి 11 రకాల ప్రభుత్వ ధ్రువపత్రాలు అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. సుమారు 550 సేవలు ఈ సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్నాయని, భవిష్యత్తులో రిజిస్ట్రేషన్ సేవలు, ట్రైన్, బస్సు టికెట్స్ సేవలు కూడా ఇక్కడే లభిస్తాయని ఆయన తెలిపారు. పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా వాటి అమలుపై గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఈ జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు "కోపా" సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూలై 28 (ప్రజాపాలన ప్రతినిధి) :కోపా సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. కాపు, తెలగా, ఒంటరి, బలిజ, అఫీషియల్స్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుంకర తాతారావు కళ్యాణ మండపం నిర్మించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా త్వరలో సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు సంబంధించిన బ్రోచరును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంప్లాయిస్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరూ కలిసి మంచి ఆలోచనతో 25 సంవత్సరాల కిందట సుంకర తాతారావు ఇచ్చిన 25 సెంట్ల స్థలములో కళ్యాణ మండపం నిర్మించి, అతి తక్కువ ధరకు కళ్యాణ మండపాన్ని అద్దెకివ్వడంతో పాటు సంస్థ ద్వారా పేదలకు విశిష్ట సేవలు అందిస్తున్న కోపా సేవా సమితిని అభినందిస్తున్నానని అన్నారు. రానున్న రోజుల్లో కోపా సేవా సమితి మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని ఆయన కోరారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో రిటైరయిన, ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న, పలు రంగాలలోని విశిష్ట వ్యక్తులను సత్కరించడం సంతోషకరమని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు యర్రంశెట్టి హరినాథ్, కార్యదర్శి సత్యనారాయణ, దాయాని చంద్రాజి, త్సవటపల్లి మురళీకృష్ణ, బోణం పాండురంగారావు, సాయి దుర్గాప్రసాద్, మట్లపూడి సత్యనారాయణ, తోట సుబ్బారావు, జివిఆర్ నాయుడు, కట్రెడ్డి సత్యనారాయణ, కడియం ఈశ్వర్, పావురాల రామ్మోహన్రావు, చాట్రాతి సుబ్బారావు, శేషాద్రి శ్రీనివాస్, తాణాల వెంకటరమణ, చామన సాయి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ పాఠశాలను , ఆటోనగర్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి, పలనాడు జిల్లా కలెక్టర్ శివశంకర్.



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 28 (ప్రజాపాలన ప్రతినిధి. )నరసరావుపేట మండలం కేసనపల్లి గ్రామంలోని చిలకలూరిపేట రోడ్డులో ఆటోనగర్ స్థలం మరియు పెద్ద తురకపాలెం గ్రామంలో గిరిజన సంక్షేమ మరియు మైనార్టీ పాఠశాలలను సందర్శించిన. -నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ .నరసరావుపేట మండలం కేసనపల్లి గ్రామంలో చిలకలూరిపేట రోడ్డులోని ఆటోనగర్ స్థలాన్ని మరియు పెద్ద తురకపాలెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గిరిజన సంక్షేమ మరియు మైనార్టీ పాఠశాలలను లినరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ గిరిజన సంక్షేమ అధికారులు, మైనార్టీ అధికారులు విద్యాశాఖ అధికారులు మరియు ఆర్టీవో గారు, తహసీల్దార్ కలిసి సందర్శించారు. అనంతరం ఎల్.కే.జి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థినీ విద్యార్థులు కొరకు నిర్మాణంలో ఉన్న తరగతి గదులను బాలురు మరియు బాలికల వసతి గృహములను పరిశీలించారు అనంతరం గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి మరియు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ కి సంబంధించిన అధికారులు నిర్మాణంలో ఉన్న భవన వివరాలను సంబంధించిన అధికారులు వివరించారు. అదేవిధంగా కాలనీలో నిర్మాణంలో ఉన్న నూతన చర్చిని స్వయంగా వెళ్లి సందర్శించి నూతన నిర్మాణంలో ఉన్న భవనం వివరాలను గ్రామ ప్రజలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు గిరిజన సంక్షేమ మరియు మైనార్టీ అధికారులు, నరసరావుపేట ఆర్టీవో , తహసిల్దార్ , విద్యుత్ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపాల్ లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు, డైరెక్టర్లు ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం



నరసాపురం, జూలై 28 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాశక్తి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నరసాపురం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని 25 వ వార్డులో మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి పలువురు పార్టీ మహిళా నాయకులతో కలిసి వార్డులోని ఇంటింటికి వెళ్లి మహాశక్తి పేరుతో తెలుగుదేశం పార్టీ మహిళలకు ప్రత్యేకంగా ప్రకటించిన మేనిఫెస్టోను, అమలు చేయనున్న పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, మహిళ సాధికారత సాధించాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి విజయం చేకూర్చాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా నాయకులు తిరుమాని శశిదేవి, గుడాల సునీత, కొలచన పద్మ, సావిత్రి, బోరా చిన్నాయమ్మ, యూనిస్ బేగం, బస్వాని నాగవేణి, పార్టీ నాయకులు కొల్లు పెద్దిరాజు, పెండ్ర శ్రీనివాస్, మావూరి ఆనంద్, పరువు బుజ్జిబాబు, బర్రె మురళి, గుడాల నాని, బండారు రాజేంద్రప్రసాద్, దేశెట్టి సత్యనారాయణ, మూస్కూడి రవి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండో రోజు కూడా విద్యుత్ ఉద్యోగుల నిరసన



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 28 (ప్రజా పాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన నిరసన షెడ్యూల్ ప్రకారమే రెండో రోజు కూడా విద్యుత్ ఉద్యోగులు తమకు న్యాయంగా రావలిసిన వేతన సవరణ అంశం పై నర్సరావుపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో మధ్యహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ యొక్క నిరసన కార్యక్రమం లో పెద్ద ఎత్తున అధికారులు, ఉద్యోగులు మహిళా ఉద్యోగులు పాల్గొని విద్యుత్ ఉద్యోగులకు పి. ఆర్. సి వెంటనే ఇవ్వండి అని నినాదాలు చేశారు. ఈ సందర్బంగా జె. ఎ. సి సభ్యులు ఆర్. బంగారయ్య మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్నా వేతనసవరణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కారం చేయాలి అని, నిన్న చేపట్టిన నిరసన వల్లనే మేనేజ్మెంట్ జె. ఏ. సి ని ఈనెల 31వ తేదిన విజయవాడ విద్యుత్ సౌధ నందు చర్చలకి ఆహ్వానిస్తున్న లేఖ అందజేశారు అని, వేతన సవరణ అంశం ముగిసేవరకు జాయిన్ యాక్షన్ కమిటీ ఇచ్చిన యాజీటేషన్ కార్యక్రమం కొనసాగాలని దీనికి ప్రతి ఒక్క విద్యుత్ ఉద్యోగిని సహకారం అందించి జయప్రదం చేయాలి అని కోరారు.

## అల్పాహారం పంపిణీ చేసిన జనసేన కార్యకర్తలు



కంచికచర్ల జూలై 28 ప్రజాపాలన ప్రతినిధిఐతవరం గ్రామం వద్ద జాతీయ రహదారిపై కట్టలేరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలు జర గకుండా భద్రతా చర్యలో భాగంగా హైదరాబాద్ వైపు వెళుతున్న వాహనాలు మండలంలోని పేరకలపాడు వద్ద పోలీసులు నిలుపుదల చేశారు. గత రాత్రి నుండి నిరీక్షిస్తున్న వాహనదారులకు డ్రైవర్లకు కంచికచర్ల మండల అధ్యక్షుడు నాయన సతీష్ ఆధ్వర్యంలో ఆ పార్టీకార్యకర్తలు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. లారీ డ్రైవర్లకు క్లీనర్లకు ఇతర ప్రయాణికులకు ఉదయం అ ల్పాహార పొట్లాలు అందజేశారు.వరద ప్రభావిత ప్రాం తాల్లో జనసైనికులు సహాయ కార్యక్రమంలో చురుకు గా పాల్గొంటున్నారని నాయిని సతీష్ తెలిపారు. నది పరివాహక ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల ని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రో గ్రాం కమిటీ నెంబర్ తోట ఓంకార్ ,మండల కార్యదర్శి కె.దేవేంద్ర, వనపర్తి పద్మారావు మరియు జనసేన పా ల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యులగ, గూడూరు శేఖర్ నియామకం..



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 28 (ప్రజాపాలన ప్రతినిధి. ): నరసరావుపేటకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ..గూడూరు శేఖర్ ను తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యులుగా నియమించినట్లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర సభ్యులు గూడూరు శేఖర్ మాట్లాడుతూజాతీయ అధ్యక్షులు మన్యశ్రీ మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు కి, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు కి, రాష్ట్ర బ్రాహ్మణ సాధికార కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ కి, పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు కి, నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదలవాడ అరవింద్ బాబు కి, పల్నాడు జిల్లా అన్ని నియోజకవర్గాల ఇన్చార్జులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ, నాకు ఈ అవకాశం కలిగించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ తెలుగుదేశం పార్టీకి బ్రాహ్మణ సాధికార సమితికి నా వంతుగా సేవచేస్తానని తెలియపరిచినారు.

## వరద ముంపు ప్రాంతాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జూలై 28 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్రం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గాను వాగులు వంకలు ఏకమై కొంతమంది జనజీవనాన్ని కూడా స్తం భింపజేసినది పట్టణంలో పలు వార్డులలో ముంపుకు గురైన ప్రాంతాలను (1,7,8) వార్డులలో అంబారు పే ట,ఐతవరం హైవే ప్రాంతాన్ని మాజీ శాసనస భ్యురా లు తంగిరాల సౌమ్య స్థానిక తెదేపా నేతలతో కలిసి పర్యటించారు. వర్షం వరద బాధితులకు భోజన ఏ ర్పాట్లు కూడా ఆమె చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవరద ముంపు ప్రాంతాలలో బాధితులు బాధిత కుటుంబాలు సహాయం కోసం వేయికళ్లతో ఎదురుచూ స్తున్నారన్నారురాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి అధికారులు అప్రమత్తమై ఎక్కడికక్కడ సహాయక చ ర్యలు ముమ్మరం చేయాలన్నారుపా ర్టీలకు అతీతం గా, స్వచ్ఛంద సంస్థలు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి వరద ముంపు బాధితులను ఆదు కోవాలని పిలుపు నిచ్చారురాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వరద ముంపు ప్రాంత బాధితుల సహాయా ర్థం వారికి తగిన ఎక్స్ గ్రేషియా ప్రకటించి బాధితుల ను వెంటనే ఆదుకోవాలన్నారు, ముంపుకు గురైన పం ట పొ లాలకు కూడా పంట నష్టపరిహారం అందించా లని డిమాండ్ చేశారు

## పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన)గా బాధ్యతలు స్వీకరించిన ఆర్ రాఘవేంద్ర



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 28 (ప్రజాపాలన ప్రతినిధి.) పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన)గా బాధ్యతలు స్వీకరించిన ఆర్ రాఘవేంద్ర .శుక్రవారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో భాద్యతలు స్వీకరించిన అనంతరం లిపల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ(పరిపాలన)గా భాద్యతలు స్వీకరించిన అర్. రాఘవేంద్ర కి శుభాకాంక్షలు తెలిపి, సమర్థవంతంగా విధులు నిర్వహించి,జిల్లా శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎస్పీ సూచించారు. అదనపు ఎస్పీ(అడ్మిన్) మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు,పోలీస్ అధికారులు మరియు సిబ్బంది యొక్క సంక్షేమం కొరకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా ప్రజలకు మరియు పోలీస్ సిబ్బందికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి పాటు పడతానని తెలిపారు. అదనపు ఎస్పీ రాఘవేంద్ర 2012 సంవత్సరంలో %ఙ్రూ% గా నియమితులై మొదటగా విశాఖజిల్లాలోని చింతపల్లి పోలీస్ సబ్ డివిజన్ కి డీఎస్పీగా, తర్వాత కడప జిల్లా రాజంపేట,కర్నూలు జిల్లా నంద్యాల డిఎస్పీగా పనిచేసిన, అనంతరం కడప ఇంటెలిజెన్స్ డిఎస్పీగా పనిచేసి, ది.19.05.2023 తేదీన అదనపు ఎస్పీ గా ప్రమోషన్ పొందడం జరిగింది. అనంతరం సాధారణ బదిలీల్లో భాగంగా పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్)గా నియమించబడడం జరిగినది. ఈ రోజు ఉద్యోగ భాద్యతలు చేపట్టడం జరిగినది.

## వివాదాస్పదంగా మారిన ఎలకుర్రు డ్రైన్



పెడన జూలై 28 ప్రజాపాలన : పామర్రు నియోజకవర్గంలోని ఎలకుర్రు డ్రైన్ వివాదాస్పదంగా మారింది. ఈ డ్రైన్ గుండా పెడన నియోజవర్గం గూడూరు మండలానికి మురుగునీరు ప్రవాహం వస్తుంది. ఇప్పుడు పడిన భారీ వర్షానికి మురుగునీరు పెద్ద ఎత్తున ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో డ్రైన్ వద్ద తూములను పెద్దవి వేసేందుకు ఎగువ రైతులు ప్రయత్నిస్తుండటంతో శుక్రవారం నాడు దిగువ రైతులు అడ్డుకున్నారు. కలపటం ముక్కో ల్లు జక్కంచర్ల తదితర గ్రామాలకు చెందిన రైతులు అక్కడికి పెద్ద ఎత్తున చేరుకొని వారి ప్రయత్నానికిఅడ్డు తగిలారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితి పరిశీలించారు. దిగువ రైతుల ఆందోళనకు మద్దతు తెలిపారు. పామర్రు శాసనసభ్యులు అనిల్ కుమార్ తో కూడా వేదవ్యాస్ ఫోన్లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. దిగువ రైతుల ఆందోళనను అనిల్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. సంబంధిత శాఖ డీఈ ఇతర అధికారులు కూడా సంఘటన స్థలానికి చేరుకున్నారు. వారితో కూడా వ్యాస్ మాట్లాడి ఎలాంటి చర్యలు తీసుకుంటే రైతులు నష్టపోకుండా ఉంటారో అధికారులతో చర్చించారు కింద నుంచి అంచనాలు తయారు చేసి గట్లు పట్టిష్టవంతం చేయాలని అలాగే కాలువను కూడా వెడల్పు చేయాలని వ్యాస్ అధికారులకు సూచించారు .ఎగువ రైతుల ప్రయత్నాలు వల్ల దిగువ భూములన్ని కూడా కొద్దిపాటి వర్షానికి మునిగిపోవడం ఖాయం అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరానికి యధాతధ పరిస్థితిని కొనసాగించి రానున్న సంవత్సరానికి ఒక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని వ్యాస్ అధికారులకు సూచించారు.

### రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా ను ఘనంగా సన్మానించిన తాళ్లూరి నగర్ ఎస్సీ నాయకులు



.పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 28 ( ప్రజా పాలన ప్రతినిధి.): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు సీఎం జగన్ నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సముసిత స్థానం కల్పిస్తారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా అన్నారు. శుక్రవారంస్థానిక తాళ్లూరు నగర్ ఎస్సీ సామాజిక వర్గం వారు రాష్ట్రమాదిగ కార్పొరేషన్ ఎన్నికైన కందుల ఎజ్రా కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కందుల ఎజ్రా మాట్లాడుతూ నాకు రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గా మన శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో, మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో నాకు రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# జనమే నా బలము... పార్టీయే నా దేవాలయం...

# ప్రతినిత్యం ప్రజల సమస్యలపై పోరాటం: డాక్టర్ చదలవాడ

**బీసీలే మా వెన్నెముక అంటున్న చంద్రబాబు,లోకేష్**

**బీసీ నాయకుడు అరవింద బాబు కు సీటు విషయమై చంద్రబాబు మౌనం ఎందుకు ?**

**తొమ్మిది సంవత్సరాలుగా తెలుగుదేశం జెండా భుజాన.**

**కోట్ల రూపాయల ఖర్చు.... కష్టకాలంలో పార్టీని ఆదుకున్న నాయకుడు.**

**అధిష్టానం బీసీలపై చూపుతున్న న్యాయం ఇదేనా ?.**

**నరసరావుపేట తెలుగుదేశం అసెంబ్లీ టికెట్ పై ఎందుకు ఇంత ఉత్కంఠ.**

**బీసీ నాయకత్వంలో సామాజిక వర్గాలు పనిచేయవా ?.**




### పార్టీ కష్ట కాలం అప్పుడు నేనున్నానంటూ భరోసా ఇచ్చిన నాయకుడు డాక్టర్ చదరవాడ అరవింద్ బాబు

పల్నాడు జిల్లా బ్యూరో . నరసరావుపేట. జూలై 28 (ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట తెలుగుదేశం పార్టీలో వర్గ విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి ఎన్నికల గడువు వచ్చే కొలది నాయకుల్లో పట్టుదల సీటు కోసం ఫైర్ వీలు ఎక్కువగా జరుగుతున్నాయి గత తొమ్మిది సంవత్సరాలుగా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పార్టీ కష్ట కాలంలో నేనున్నానంటూ భరోసా ఇచ్చి పార్టీ జెండాను భుజాలు వేసుకొని నరసరావుపేట నియోజకవర్గంలో పార్టీ జెండాను సగౌర్వ ముగా ఎగురవేసిన బిసి నాయకుడు డాక్టర్ చదరవాడ అరవింద్ బాబు. నరసరావుపేట నియోజకవర్గం అంటేనే ఆంధ్రప్రదేశ్ లోను , పల్నాడులో ఒక ప్రత్యేక స్థానం గుర్తింపు ఉంది. 2014 ఎన్నికలలో నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పొత్తు ఏర్పాటులో బిజెపికి సీటు ఇవ్వటంతో తెలుగుదేశం పార్టీలో పని చేస్తున్న నాయకులు కార్యకర్తలు పార్టీకి పనిచేసే ముఖ్య క్యాటర్ వెనకడుగు వేశారు .నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ జెండాను పట్టుకునే నాయకుడే లేకుండా పోయాడు . అలాంటి సమయంలో నేనున్నానంటూ తెలుగుదేశం పార్టీ నాయకులకు , కార్యకర్తలకు భరోసా ఇచ్చి జెండాను భుజాన వేసుకొని తొమ్మిది సంవత్సరాలుగా నరసరావుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు. స్వర్గీయులు డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశీస్సులతో ముందుకు నడుస్తున్నాడు. ఈరోజు ఎన్నికలు దగ్గర కు వచ్చే సమయంలో మేము కూడా అంటూ ఓ సామాజిక వర్గం హడావుడి చేయుటంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను కొంత అలజడి కొంత అసహనం ఏర్పడింది. తెలుగుదేశం పార్టీ గెలుపు పోరాడకుండా సీటు కోసం పోరాడుతున్న నాయకులు ఎక్కువయ్యారు. బీసీలే మా ఎన్నెముక అంటున్న జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నరసరావుపేట నియోజకవర్గం పై ఎందుకు చిన్న చూపు చూస్తున్నారు .బీసీ నాయకుడు ఎన్నికలలో పనికిరాడా అనేది ప్రశ్నార్థంగా మారుతుంది. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రతినిత్యం ప్రజల మధ్య ఉంటూ అధిష్టానం పిలుపుమేరకు ప్రతి కార్యక్రమం విజయవంతం చేస్తూ జిల్లాలోనే గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు డాక్టర్ చదరవాడ. తెలుగుదేశం పార్టీ అధిష్టానం నరసరావుపేట టిక్కెట్ ఎందుకు డిక్లేర్ చేయలేకపోతున్నారు అనేది తెలుగుదేశం నాయకుల్లోనూ కార్యకర్తల్లోనూ ప్రశ్నగా మిగిలిపోతుంది. ఎమ్మెల్యేగా పోటీ చేయాలన్నా నాయకుడిగా పని చేయాలన్న బీసీలు పనికిరారా తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బీసీ నాయకుడైన అచ్చం నాయుడు మరో బీసీ నాయకుడైన అరవింద్ బాబు పై ఎందుకు చిన్న చూపు చూస్తున్నాడు. అధిష్టానానికి ఎందుకు చెప్పలేకపోతున్నాడు అనేది నాయకులు కార్యకర్తలు బీసీ నాయకులు పట్టణంలో చర్చించుకుంటున్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ సంవత్సరాలు కష్టపడి పనిచేసే నాయకుడును పక్కనపెట్టి కొత్త నాయకులకు చోటు ఇస్తారా ఇప్పటివరకు పార్టీ కోసం పని చేసే నాయకులను పక్కన పెడతారా అనేది తెలుగుదేశం పార్టీలో చర్చ నడుస్తుంది. 9 సంవత్సరాలు జండా భుజాన వేసుకున్నాడు ఎన్నో అవమానాలు ఎన్నో ఇబ్బందులు ఎదురైనా వెనుకడుగు వెయ్యకుండా ఏ నాయకుడు వచ్చినా రాకపోయినా నేనున్నానంటూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు భరోసా ఇచ్చి ప్రతి సమస్య తమ సమస్యగా భావించి ముందుండే నడిపిస్తున్నాడు. నియోజకవర్గంలో ఇప్పటికే ప్రతి గ్రామం ,లో పట్టణంలో ప్రతి ఒక్కర్దులో ఇంటింటికి తిరుగుతూ ఒకే ఒక అవకాశం ఇవ్వండి న్యాయమంతమైన పరిపాలన అందిస్తా నరసరావుపేట నియోజకవర్గా లో అవినీతిని రూపుమాపుత అంటూ ప్రజలకు భరోసా ఇస్తున్న నాయకుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు . మంచికి మారుపేరు ఆయన అరవింద బాబు బీసీ నాయకుడు అధిష్టానం సపోర్ట్ చేస్తుందా రాష్ట్రంలో బీసీలకు పెద్దపీట వేస్తామన్న చంద్రబాబు నరసరావుపేట అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ టికెట్ బీసీ నాయకుడైన అరవింద బాబుకు ఇస్తాడా లేదా అనేది ప్రజల్లోనూ నాయకుల్లోనూ కార్యకర్తలను ఉత్కంఠం నెలకొంది. కులం కార్డు పెట్టుకుని మాకు టిక్కెట్ కావాలంటూ సామాజిక వర్గం ఫైర్ వీలు నడుపుతున్నారు .అన్నీ కులాలు, అన్ని సామాజిక వర్గాలు ఉంటేనే గెలుపుకు సాధ్యం. అలాంటిది ఒక బీసీ నాయకుడైన అరవింద్ బాబుకు ఎందుకు సపోర్ట్ చేయలేకపోతున్నారు అర్థం కాని ప్రశ్న.

పార్టీలో పనిచేస్తూ కష్టపడే నాయకులను ఎప్పుడూ మర్చిపోము వారికి పార్టీలో మంచి స్థానం నెలకొల్పుతానని చంద్రబాబు లోకేష్ మీడియాలోనూ పార్టీ సభల్లోనూ అదరగొడుతున్నారు. అలానే బీసీలకు న్యాయం చేసే విధంగా వారి మనసు మారాలని డాక్టర్ చదరబాల అరుణ్ బాబుకు టికెట్ కన్ఫామ్ చేయాలని నియోజకవర్గ ప్రజలు , తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారు.

## సీఎం జగన్ తో ప్రజారంజక పాలన రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా రంజక పాలన సాగిస్తున్నారని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 62 వ డివిజన్ 271వ వార్డు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది. స్థానిక కార్పొరేటర్ అలంపూరు విజయలక్ష్మి, అధికారులతో కలిసి పటేల్ నగర్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. 212 గడపలను సందర్శించి సంక్షేమ పథకాల బుక్ లెట్లను లబ్ధిదారులకు అందజేశారు. పేదలకు మంచి చేయాలన్నదే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ నేరవేర్చిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని గుర్తుచేశారు. కరోనా క్లిష్ట పరిస్థితుల్లోనూ ఏదో ఒక పథకం రూపంలో ప్రజలను ఈ ప్రభుత్వం ఆదుకుందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై ఆరా తీసి నిర్ణీత గడువులోగా వాటన్నింటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంపదను సృష్టిస్తూ అన్ని రంగాలలో పురోగతిని సాధిస్తున్నారని మల్లాది విష్ణు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న చంద్రబాబు, నారా లోకేష్ దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు. అంతేగానీ ముఖ్యమంత్రిపై నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనంతరం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీడీఓ జగదీశ్వరి, కోఆప్షన్ సభ్యులు నందెపు జగదీష్, నాయకులు అలంపూర్ విజయ్, వీరబాబు, రామిరెడ్డి, మస్తాన్, హైమావతి, బోరా బుజ్జి, గ్రేసీ, బ్రహ్మేంద్ర, వెంకట్, పి.శ్రీనివాస్, సాంబయ్య, సుభాన్, రెడ్డెమ్మ, వీరంకి నాగేశ్వరరావు, సాయి, మహేష్, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మన ప్రాంత వాసి కి హైదరాబాద్ లో అరుదైన గౌరవం




మచిలీపట్నం జూలై 28 ప్రజాపాలన :గుడ్లవల్లేరు సమీపంలో ఒకప్పటి కృష్ణాజిల్లా సంకర్షణ పురం ప్రాంతవాసి అయిన ముత్యాల రవి హైదరాబాద్ లో ప్రభుత్వ ఈవెంట్స్ చేస్తూ అనతి కాలం లొనే ప్రత్యేక గుర్తింపు పొందాడు..మారుమూల పల్లెప్రాంతం నుండి తెలంగాణ వెళ్లిన రవి అనతి కాలంలోనే అనేక మందియువతకు తన సూర్య ఈవెంట్స్ ద్వారా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగడం బహు హర్షణీయ్యం..హైదరాబాద్ లో వివిధ రంగాలలో సేవ చేస్తూ ఒక ఉన్నతమైన వ్యాపారవేత్త గా, పెరు గాంచి ఆ కోటలో వారికి ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న వేకప్అవార్డును తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ జల్లు శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా సొంతం చేసుకున్నాడు... విషయం తెలుసుకున్న పల్లె వాసులు హర్షం వ్యక్తం చేశారు...

## తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు అన్నదాత పథకం ...కొప్పాక జవహార్



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామములో 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలను కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యం.ఎల్.ఏ అభ్యర్థి ఆశావాహులు కొప్పాక జవహర్ విజయానంద కుమార్ గ్రామ ప్రజలకు వివరించుట జరిగింది. రైతు సౌభాగ్యమే తమ ధ్యేయమంటూ జగన్ ప్రభుత్వం రైతుల్ని మభ్యపెడుతుంది. అలుపెరగని శ్రామికుల్లా రైతులు బ్రతుకుపోరు చేస్తూ జాతికి ఆహారాన్ని అందిస్తూ వుంటే అధికారంలో ఉన్న వై.సి.పి ప్రభుత్వం రైతును బిచ్చగాళ్లుగా చేస్తుంది. జగన్ ప్రభుత్వంలో రైతులు దయనీయమైన స్థితిని ఎదుర్కో%శీ%టునారు. పండించిన పంటను అమ్ముకోవడానికి నానాకష్టాలు పడుతున్నారు. జగన్ ప్రభుత్వంలో పండించిన పంటకు గిట్టుబాటుధర లేదు. కనీసం గోనె సంచులు కూడా ఇవ్వడం లేదు. జగన్ పాలనలో రైతులు అప్పులభారం పెరిగిపోయి అల్లాడిపోతున్నారు. అసమర్థత ప్రభుత్వము వల్ల వ్యవసాయ రంగం కుదేలైంది. సాగును నాశనం చేశారు. రైతును వెంటిలేటర్ పై ఉంచారు. జగన్ రెడ్డి పాలనలో రైతులు మోసపోయిన వైనాన్ని గమనించి రైతులకు పూర్తి అండగా ఉండుటకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రైతు సంక్షేమం కోసం “ అన్నదాత పథకం “ క్రింద ప్రతి రైతుకి ఏడాదికి 20,000 ఆర్థిక సహాయం చేయుటకు తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ పెద్దలు కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## గొర్రెల కాపరిని కాపాడిన ఎన్ డి ఆర్ ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు




జగ్గయ్యపేట జూలై 28 ప్రజా పాలన ప్రతినిధి గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైన నేపథ్యంలో కొంతమంది గొర్రెల కాప రులు వరదల్లో చిక్కుకున్న విషయాన్ని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఆ గొర్రెలకు కాపరులను ఎన్డిఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాల చేత సురక్షితంగా రక్షించగలి గారు.



## టీజర్ తర్వాత

# “క్యాప్టెన్ మిల్లర్” పై భారీ అంచనాలు.!





కోలీవుడ్ గ్లోబల్ స్టార్ ధనుష్ హీరోగా ప్రియాంక మోహన్ హీరోయిన్ గా దర్శకుడు అరుణ్ మాతేశ్వరన్ తెరకెక్కించిన భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం “క్యాప్టెన్ మిల్లర్” కోసం అందరికీ తెలిసిందే. మరి ఈరోజు ధనుష్ బర్త్ డే కానుకగా అయితే ఈ సినిమా అవైటెడ్ టీజర్ ని మేకర్స్ రిలీజ్ చేయగా ఇది మాత్రం ఫ్యాన్స్ కి ఓ బిగ్ ట్రీట్ అని చెప్పాలి. అంతే కాకుండగా కోలీవుడ్ సినిమా నుంచి ఓ బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ గా రాబోతున్నట్టుగా కూడా ఈ చిత్రం ప్రామిస్ చేసింది. దీనితో టీజర్ తర్వాత మాత్రం సినిమాపై మరింత స్థాయిలో హైప్ నెలకొంది అని చెప్పాలి. ఇక ఈ భారీ చిత్రంలో కన్నడ స్టార్ నటుడు శివ రాజ్ కుమార్ కీలక పాత్ర చేస్తుండగా సందీప్ కిషన్ కూడా ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాడు. మరి ఈ చిత్రానికి జివి ప్రకాష్ సంగీతం అందిస్తుండగా సత్య జ్యోతి ఫిల్మ్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు.

# “డబుల్ ఇస్మార్ట్” కోసం బాలీవుడ్ స్టార్.?




ప్రస్తుతం మన టాలీవుడ్ లో ఉన్న పలు క్రేజీ కాంబినేషన్ చిత్రాల్లో మాస్ దర్శకుడు పూరి జగన్నాథ్ అలాగే యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని కాంబినేషన్ కూడా ఒకటి. మరి ఈ కాంబినేషన్ లో వచ్చిన మొట్ట మొదటి సినిమానే సెన్సేషనల్ హిట్ అయ్యి మాస్ లో భారీ హిట్ అయ్యింది. ఇక ఆ చిత్రమే ఇస్మార్ట్ శంకర్ కాగా దీనికి మించి అయితే నెక్స్ట్ మేకర్స్ అనౌన్స్ చేసిన సీక్వెల్ చిత్రమే “డబుల్ ఇస్మార్ట్”. మరి రెట్టింపు ఎనర్జీతో పాన్ ఇండియా లెవెల్లో అనౌన్స్ చేసిన సినిమా షూటింగ్ ఇపుడు స్టార్ట్ కాగా ఈ సినిమాపై లేటెస్ట్ గా మరో ఇంట్రెస్టింగ్ బజ్ వినిపిస్తుంది. ఈ చిత్రంలో ఓ ముఖ్య పాత్ర కోసం మేకర్స్ బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ పేరుని చూస్తున్నారట. మరి దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఇది వరకే సంజయ్ దత్ కేజీయఫ్ 2 అలాగే దళపతి విజయ్ నటించిన చిత్రాలు “లియో” లో నటించిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు టాలీవుడ్ లో ఈ సినిమాలో కనిపించనున్నారో లేదో అనేది వేచి చూడాలి.

# “బ్రో” - మేసేజ్ తో సాగే ఫ్యామిలీ డ్రామా!




పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలయికలో నముద్రఖని దర్శకత్వంలో వచ్చిన ఈ బ్రో సినిమా రాక కోసం పవర్ స్టార్ అభిమానులతో పాటు తెలుగు ప్రేక్షకులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారు. ఆ ఆసక్తిని రెట్టింపు చేస్తూ ఈ చిత్రం ఈ రోజు అత్యధిక థియేటర్లలో విడుదల అయింది. మరి ఈ చిత్రం, ఆడియన్స్ ను ఏ మేరకు మెప్పించిందో సమీక్షలోకి వెళ్లి తెలుసుకుందాం.

కథ :

మార్కండేయ(సాయి ధరమ్ తేజ్) వర్క్ కి తప్ప మిగిలిన వ్యక్తులకు టైం లేదంటూ ఎప్పుడూ బిజీగా ఉంటాడు. లైఫ్ లో ఎదగడానికి చాలా కష్ట పడతాడు. తన కంపెనీలో మంచి పొజిషన్ కి వెళ్తాడనుకునే సమయంలో మార్కండేయ ఒక యాక్సిడెంట్ లో చనిపోతాడు. అప్పుడే టైమ్ గాడ్ (పవన్ కళ్యాణ్) మార్కండేయ లైఫ్ లోకి ఎంట్రీ ఇస్తాడు. ఆ తర్వాత జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో మార్కండేయ తిరిగి బతికాడా ?, లేదా ?, బతికితే టైమ్ గాడ్ (పవన్ కళ్యాణ్) అతనికి ఎన్ని డేస్ టైమ్ ఇచ్చాడు?, ఈ మధ్యలో మార్కండేయ లైఫ్ లో జరిగిన సంఘటనలు ఏమిటి?, చివరకు మార్కండేయ అర్థం చేసుకున్న అంశం ఏమిటి?, అలాగే అతని జీవితం చివరికి ఎలా ముగిసింది? అనేది మిగిలిన కథ.

ప్లస్ పాయింట్స్ :

పవర్ స్టార్ ఫ్యాన్స్ కు ఏం కావాలో అవన్నీ ఒక సినిమాలో పెట్టి తీసిన సినిమా ఇది. పవన్ ఫ్యాన్స్ కి ఈ సినిమా ఫుల్ కిక్ ఇస్తోంది. పవన్ కళ్యాణ్ తన స్క్రీన్ ప్రెజెన్స్ తో పాటు తన మార్క్ టైమింగ్ తో కూడా ఈ సినిమాకి హైలెట్ గా నిలిచారు. తన పాత్రలో డిఫరెంట్ వేరియేషన్స్ చూపిస్తూ ఎప్పటిలాగే పవన్ తన మ్యాజరిమ్ తాలూకు పెర్ఫార్మెన్స్ తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు. ప్రధానంగా సినిమాలో పవన్ ఎంట్రీ సీన్స్, ఇంటర్వెల్ సీక్వెన్స్, అలాగే క్లైమాక్స్ మరియు ముఖ్యంగా పవన్ డైలాగ్స్ చాలా బాగున్నాయి. ఈ సినిమాలో మరో హీరోగా నటించిన సాయి ధరమ్ తేజ్ కూడా నటన పరంగా ఆకట్టుకున్నాడు. కొన్ని ఏమోషనల్ సీన్స్ లోనూ తేజ్ చాలా బాగా నటించాడు. హీరోయిన్ కేతిక శర్మ కూడా తన గ్లామరస్ పెర్ఫార్మెన్స్‌తో బాగానే నటించింది. అలాగే తల్లి పాత్రలో సీనియర్ నటి రోహిణి నటించిన విధానం ముఖ్యంగా ఎమోషనల్ సీన్స్ లో ఆమె నటన చాలా బాగుంది. మరో పాత్రలో నటించిన ప్రియా ప్రకాష్ వారియర్ కూడా తన పాత్రకు తగ్గట్లు చాలా బాగా చేసింది. కామెడీ కింగ్ బ్రహ్మానందం తన కామిక్ హావభావాలతో నవ్విస్తూనే.. పవన్ గురించి చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్స్ బాగున్నాయి. సుబ్బరాజు, ఊర్వశి రౌతేలా తమ పాత్రల పరిధి మేరకు బాగానే నటించారు. అదేవిధంగా మిగిలిన నటీనటులు కూడా అయా పాత్రల్లో తమ నటనతో ఆకట్టుకున్నారు. ఇక కామెడీని హ్యాండిల్ చేయడంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న త్రివిక్రమ్ తనదైన ప్లేతో, తన మార్క్ డైలాగ్ లతో కొన్ని చోట్ల ఆకట్టుకున్నారు.

మైనస్ పాయింట్స్ :

రచయితగా త్రివిక్రమ్ – దర్శకుడిగా సముద్రఖని గుడ్ పాయింట్ తో పాటు డీసెంట్ ఎమోషన్స్ మరియు కొన్ని ఫన్ మూవెంట్స్ తో ఆకట్టుకున్నప్పటికీ.. అలాగే కొన్ని ఎమోషనల్ సన్నివేశాల్లో మంచి పనితీరుని కనబర్చినప్పటికీ.. కథనం విషయంలో మాత్రం పెద్దగా ఆకట్టుకోలేకపోయారు. త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే అండ్ డైలాగ్స్ రాస్తున్నాడు కాబట్టి, ఫుల్ కామెడీ ఉంటుందనుకుని వెళ్లిన ప్రేక్షకులు నిరాశ పడతారు. త్రివిక్రమ్ తన రచన విషయంలో కూడా ఆశించిన స్థాయిలో రాణించలేదు. దీనికితోడు పవన్ ఫ్యాన్స్ ను మాత్రమే దృష్టిలో పెట్టుకునే డిజైన్ చేసిన సీన్స్ అండ్ సాంగ్స్ కూడా సాధారణ ప్రేక్షకులకు పెద్దగా కనెక్ట్ కావు. అలాగే పవన్ చెప్పే డైలాగ్స్ కూడా మాస్ ఆడియన్స్ కి పెద్దగా ఎక్కువ. కానీ, పవన్ ఫ్యాన్స్ కి మాత్రం ఫుల్ కిక్ ఇస్తాయి. మొత్తమ్మీద స్క్రీన్ ప్లే ఇంట్రెస్ట్ గా సాగకపోవడం, కొన్ని సన్నివేశాలు సినిమాటిక్ గా సాగడం, దీనికి తోడు సెకెండ్ హాఫ్ లో కొన్ని సీక్వెన్సెస్ కూడా సరిగ్గా వర్కౌట్ అవ్వకపోవడం వంటి అంశాలు సినిమా రేంజ్ ని తగ్గిస్తాయి.

సాంకేతిక విభాగం :

సాంకేతిక విభాగం విషయానికి వస్తే.. సముద్రఖని దర్శకుడిగా ఆకట్టుకున్నా.. పూర్తిస్థాయిలో మెప్పించలేకపోయారు. త్రివిక్రమ్ కూడా తన కథనాన్ని ఇంకా ఆసక్తికరంగా మలిచి ఉంటే బాగుండేది. సంగీత దర్శకుడు థమన్ ఎస్ సమకూర్చిన పాటలు ఆడియో పరంగా కంటే కూడా.. సినిమాలో విజువల్ గా పరంగా బాగున్నాయి. వాటి పిక్చరైజేషన్ కూడా బాగుంది. థమన్ నేపథ్య సంగీతం కూడా బాగుంది. అలాగే సినిమాటోగ్రఫీ వర్క్ కూడా బాగుంది. సినిమాలోని సన్నివేశాలన్నీ కథకి అనుగుణంగా చాలా అందంగా చిత్రీకరించారు. ఇక నవీన్ నూలి ఎడిటింగ్ బాగున్నప్పటికీ.. సెకండ్ హాఫ్ కథనాన్ని ఇంకా సాధ్యమైనంత వరకు ట్రిమ్ చేసి ఉంటే.. సినిమాకి ప్లస్ అయ్యేది. నిర్మాతలు టి.జి.విశ్వ ప్రసాద్, వివేక్ కూచిబొట్ల ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. వారి నిర్మాణ విలువలు చాలా బాగున్నాయి.

తీర్పు :

పైన చెప్పుకున్నట్లుగానే పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కి ఈ బ్రో సినిమా ఫుల్ కిక్ ఇస్తోంది. సినిమాలో గుడ్ మేసేజ్ తో పాటు డీసెంట్ ఎమోషన్స్ అండ్ కొన్ని చోట్ల ఫన్ ఎలివెంట్స్ ఆకట్టుకున్నాయి. అయితే, కొన్ని చోట్ల స్క్రీన్ ప్లే ఇంట్రెస్ట్ గా సాగకపోవడం, సెకెండ్ హాఫ్ లో కొన్ని సీక్వెన్స్ కూడా సరిగ్గా వర్కౌట్ అవ్వకపోవడం వంటి అంశాలు సినిమాకి మైనస్ అయ్యాయి. కానీ, పవర్ స్టార్ తన నటనతో, తన డైలాగ్ మాడ్యులేషన్ తో, మ్యానరిజమ్స్ తో ఈ సినిమాని మరో లెవల్ కి తీసుకు వెళ్లారు. ఓవరాల్ గా ఈ బ్రో చిత్రం పవన్ ఫాన్స్ ను మాత్రం చాలా బాగా ఆకట్టుకుంటుంది. అయితే, మిగిలిన వర్గాల ప్రేక్షకులని ఎంత వరకు అలరిస్తుందో చూడాలి.

# డిజిటల్ ప్రీమియర్ కి సిద్ధమైన “రంగబలి”





టాలీవుడ్ యంగ్ హీరో నాగ శౌర్య ప్రధాన పాత్రలో, డైరెక్టర్ పవన్ బసంశెట్టి దర్శకత్వం లో తెరకెక్కిన రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ రంగబలి. ఈ చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను అలరించడం లో విఫలం అయ్యింది. బాక్సాఫీస్ వద్ద అనుకున్న స్థాయిలో వసూళ్లను రాబట్టలేదు. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ ప్రీమియర్ గా ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయిపోయింది. ఈ చిత్రం ఆగస్ట్ 4 నుండి నెట్ ఫ్లిక్స్ లో ప్రసారం కానుంది. ఈ చిత్రం ను థియేటర్ల లో మిస్ అయిన వారు చూసేందుకు ఇది మంచి అవకాశం. ఈ చిత్రం డిజిటల్ గా ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి. యుక్తి తరేజా హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం లో మురళి శర్మ, సత్య, షైన్ టామ్ చాకో తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి పవన్ సి హెచ్ సంగీతం అందించారు.

# దుల్కర్ మరో తెలుగు సినిమా.. ఈసారి కాస్త క్రేజీగా




మలయాళీ యాక్టర్ గా కెరియర్ ప్రారంభించిన దుల్కర్ సల్మాన్ తక్కువ టైంలోనే నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్నాడు. మహానటి మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టారు. గత ఏడాది సీతారామం సినిమాతో కెరియర్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకున్నారు. ఈ చిత్రం రిలీజ్ అయిన అన్ని భాషలలో సూపర్ హిట్ అయ్యింది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో క్లాసిక్ చిత్రాల సరసన సీతారామం కూడా చేరిపోతుంది. అంతలా ఈ సినిమా ప్రేక్షకులకి కనెక్ట్ అయ్యింది. అలాగే మూవీలో దుల్కర్ సల్మాన్ పెర్ఫార్మెన్స్ కి కూడా అందరూ ఫ్యాన్స్ అయిపోయారు. ఈ సినిమాతో తెలుగులో కూడా దుల్కర్ కి మంచి మార్కెట్ క్రియేట్ అయ్యిందని చెప్పొచ్చు. ప్రస్తుతం దుల్కర్ మలయాళంలో ఓ పాన్ ఇండియా మూవీ చేస్తున్నారు. మాఫియా బ్యాక్ డ్రాప్ కథతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. దీని తర్వాత మరల తెలుగులో మూవీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సార్ మూవీతో ఈ ఏడాది బ్లాక్ బస్టర్ ని ఖాతాలో వేసుకున్న వెంకీ అట్లూరి మరల సితారా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో ఇంకో మూవీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇప్పుడు దుల్కర్ సల్మాన్ తో ఈ మూవీని కన్ఫర్మ్ చేసుకొని అఫీషియల్ గా ఫస్ట్ లుక్ పోస్టర్ తో ఎనౌన్స్ చేశారు. ఓ కామన్ మెన్ ఊహించని విధంగా కోటీశ్వరుడుగా ఎలా మారాడు అనే పాయింట్ తోనే ఈ మూవీ కథ ఉంటుందని చిత్ర యూనిట్ క్లారిటీ ఇచ్చింది. అయితే దుల్కర్ సల్మాన్ నుంచి వచ్చిన గత రెండు తెలుసు సినిమాలు సీరియస్ నోట్ లో ఉంటాయి. అయితే పోస్టర్ ఈ మూవీ టైటిల్ బట్టి చూస్తే కచ్చితం దుల్కర్ లోని ఎంటర్టైన్మెంట్ కోణాన్ని కూడా బయటకి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. లక్కీ భాస్కర్ అని ఈ చిత్రానికి టైటిల్ పెట్టారు. అలాగే పోస్టర్ లో డబ్బుని చూపిస్తూ వాటి మధ్యలో దుల్కర్ సల్మాన్ ఫేస్ ని రివీల్ చేశారు. ఇక ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించనున్నారు. నవీన్ నూలి ఎడిటర్. అయితే హీరోయిన్ ఎవరనేది మాత్రం ఇంకా కన్ఫర్మ్ చేయలేదు .




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES “D.NO : 3-88, “C/O CHANDRA THEATER,“ GOSALA VILLAGE, “MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151.“MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.